వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టికలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit : www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 81 విశాఖపట్నం, 03 జనవరి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

పెద్ద నోట్ల రద్దు సబబే: సుప్రీం

పెద్ద నోట్ల రద్దుపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు ఇచ్చింది. అయిదుగురు సభ్యులు ఉన్న ధర్మాసనం సుదీర్ఘ విచారణ తరువాత పెద్ద నోట్ల రద్దు పైన తీర్పును వెలువరించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని జస్టిస్ గవాయిసమర్థించారు. నోట్లను రద్దు చేస్తూ 2016 నవంబర్ 8న కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ సవ్యసదేనని జస్టిస్ గవాయి తీర్పు చెప్పారు. జస్టిస్ గవాయితో సహా నలుగురు న్యాయమూర్తులు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించారు. కానీ, మరో న్యాయమూర్తి నాగరత్న జస్టిస్ గవాయ్ తీర్పుతో విభేదించారు.

దేశ వ్యాప్తంగా సంచలనంగా 2016 నవంబర్ 8న దేశ వ్యాప్తంగా పెద్ద నోట్లను రద్దు చేస్తూ ప్రధాని ప్రకటన చేసారు. దీనికి సంబంధించి ఆర్బీఐ నోటిఫికేషన్ జారీ చేసింది. పెద్ద సంఖ్యలో సాధారణ ప్రజలు ఈ నిర్ణయంతో బ్యాంకుల ముందు బారులు తీరారు. దీని పైన రాజకీయంగానూ పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో, కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో 58 పిటిషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నేత మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం పిటిషనర్ తరపు వాదనలు వినిపించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంలోని విధాన పరమైన అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దులో సరైన విధానం అనుసరించలేదంటూ సుప్రీం ధర్మాసనం ముందు తన వాదనలు వినిపించారు.

సుప్రీం కోర్టులో సుదీర్ఘ విచారణ ఇక, కేంద్రం సుప్రీం ధర్మాసనం ముందు తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. అపాహలతో కూడిన వాదనలను పిటిషనర్లు చేస్తున్నారంటూ అటార్నీ జనరల్ కోర్టుకు నివేదించారు. దీంతో అటు పిటిషనర్లు..ఇటు ప్రభుత్వ వాదనలు విన్న రాజ్యాంగ ధర్మాసనం 2016లో కేంద్ర పెద్ద నోట్ల రద్దు నిర్ణయానికి సంబంధించిన రికార్డులను తమకు సమర్పించాలంటూ గత డిసెంబర్ 8న కేంద్రం, ఆర్బీఐని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. నోట్ల రద్దు సమయంలో ఆర్బీఐకి కేంద్రం రాసిన లేఖలు..ఆర్బీఐ నిర్ణయాలతో పాటుగా నోట్ల రద్దు ప్రకటనలకు సంబంధించి పైళ్లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తీర్పును నేటికి రిజర్వ్ చేసింది. దీనికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఒకే రకమైన తీర్పు ఇస్తుందా.. భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతాయా అనే ఉత్కంఠ కొనసాగింది.

కేంద్ర నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు దీని పైన తీర్పు వెలువరించిన రాజ్యాంగ ధర్మాసనం పెద్ద నోట్ల రద్దుకు వ్యతిరేకంగా దాఖలైన 58 పిటిషన్లను కొట్టి వేసింది. డీమానిటైజేషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారం కేంద్రానికి ఉందని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ మధ్య సంప్రదింపుల తర్వాతే నోట్ల రద్దు నిర్ణయం తీసుకుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగ ధర్మాసనంలోని నలుగురు సభ్యులు పెద్దనోట్ల రద్దును సమర్థించారు. జస్టిస్ నాగరత్న కేంద్రం నిర్ణయంతో విభేదించారు. పెద్ద నోట్ల రద్దు చేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ చట్టబద్ధమైనదేనని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఈ నోటిఫికేషన్ విడుదల చేసే ముందు తగిన చర్యలు తీసుకున్నారని చెప్పింది. అలాగే రద్దు చేసిన నోట్ల బదిలీ కోసం ఇచ్చిన గడువు హేతుబద్ధం కాదని చెప్పలేమని పేర్కొంది.

విభేదించిన మరొక జడ్జి

2016లో కేంద్రం చేపట్టిన నోట్ల రద్దు నిర్ణయం సక్రమమేనని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇవాళ తేల్చిచెప్పేసింది. కేంద్రం అప్పట్లో నోట్ల రద్దు కోసం జారీ చేసిన నోటిఫికేషన్ ను బెంచ్ లోని ఐదుగురు సభ్యులు 4-1 మెజారిటీతో ఆమోదించారు. అయితే సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో తన తోటి జడ్జిల అభిప్రాయంతో బిదోర్ న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న విభేదించారు. కేంద్రం అప్పట్లో తీసుకున్న నిర్ణయంపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.

నోట్ల రద్దుపై తీర్పు ప్రకటించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో ఉన్న జస్టిస్ నాగరత్న.. నోట్ల రద్దుపై ప్రభుత్వ నోటిఫికేషన్ "చట్టవిరుద్ధం", నోట్ల రద్దు ప్రక్రియను కేంద్రం చేయాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం, ఆర్బీఐ యొక్క సెంట్రల్ బోర్డ్ స్వతంత్రంగా నోట్ల రద్దును సిఫారసు చేయాల్సి ఉండగా.. అలా

(మిగతా 2లో)

జననేతకు ఘన నివాళి

ప్రభుత్వ లాంఛనాలతో చలపతిరావు అంత్యక్రియలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ బిజెపి తొలి అధ్యక్షుడు స్వర్గీయ ఏవి చలపతి రావు అంతిమ యాత్ర లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పాల్గొన్నారు.

ఏవి చలపతి రావు భౌతికకాయం బిజెపి పతాకాన్ని ఉంచిన సోము వీర్రాజు

ఏవి చలపతి రావు ఇకలేరు అన్న విషయం తెలుసుకున్న బిజెపి శ్రేణులు విషాదం వందనం లో మునిగి పోయారు

విశాఖ మహా నగరంలో ని బిజెపి శ్రేణులు తరలి వచ్చి అంతిమ యాత్ర లో పాల్గొన్నారు

తెలంగాణా, కర్నాటక తదితర ప్రాంతాలకు చెందిన బిజెపి నేతలు పాల్గొన్నారు

బిజెపి రాష్ట్ర నేతలు అందరూ విశాఖ నగరం చేరుకుని అంతిమ యాత్ర లో పాల్గొన్నారు

ఏవి చలపతి రావు తో ఉన్న అనుబంధాన్ని బిజెపి నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరశింహారావు తో పాటు కీలక నేతలు అందరూ అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహా జాతీయ స్థాయి నేతలు అందరూ సంతాపం సందేశాలను పంపించారు

చలపతిరావు సేవలు మరువలేనివి: అమర్నాథ్

బిజెపి సీనియర్ నాయకుడు ఏవీ చలపతిరావు పార్టీకి, సమాజానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. చలపతిరావు మరణవార్త తెలుసుకున్న మంత్రి అమర్నాథ్

(మిగతా 2లో)

స్వరూపానందేంద్రకు అప్పన్న దర్శనం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి సింహాచలం అప్పన్న అలయాన్ని సందర్శించారు. సింహాచల పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వారం నుంచి అలయంలోకి ప్రవేశించి అప్పన్నను దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన దేవస్థానం అధికారులు స్వామీజికి అప్పన్న దర్శనం కల్పించారు. ఆలయ మర్యాదలతో అధికారులు, పండితులు స్వామీజికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడుతూ ముక్కోటి దేవతలంతా కలిసి క్షీరసాగరాయణుని దర్శించుకున్న పర్వదినమే ముక్కోటి ఏకాదశి అని తెలిపారు. భగవంతుని తత్వాన్ని తెలుసుకునే దివ్యమైన రోజుగా వైకుంఠ ఏకాదశిని అభివర్ణించారు. మహా విష్ణువును ఈ పుణ్య దినం రోజున దర్శిస్తే భగవదనుగ్రహం కలుగుతుందని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. జనవరి 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే పీఠం వార్షిక మహోత్సవాల ఆహ్వాన పత్రికను స్వరూపానందేంద్ర స్వామి అప్పన్న పాదాల చెంత ఉంచారు.

గృహ నిర్మాణంపై సీఎం సమీక్ష.. ఛైర్మన్ జమ్మానకు ప్రశంసలు

తాడేపల్లి: గృహ నిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా హౌసింగ్ ప్రగతిని అధికారులు వివరించారు. ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని తెలిపారు. టిడ్కో కాకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇళ్ల నిర్మాణంకోసం రూ.6,435 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అధికారులు పేర్కొన్నారు.

క్రమం తప్పకుండా ఆయా లే అవుట్లకు వెళ్లి ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలిస్తున్నామని, డిసెంబర్ నెలలో 4 సార్లు లే అవుట్లను పరిశీలించామని అధికారులు వెల్లడించారు. సీఎం ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొత్తం నాలుగు రకాల పరీక్షలు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.



అన్ని లే అవుట్లలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, దీనికి అవసరమైన ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేసుకుంటున్నట్టు అధికారులు వెల్లడించారు.

ఇళ్లు పూర్తయ్యే నాటికి కరెంటు, నీళ్లు, డ్రైనేజ్ ఈ మూడు సౌకర్యాలు కచ్చితంగా కల్పించాలి.

అలాగే ఇళ్ల లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి నిర్ణీత దశకు రాగానే వాటికి కరెంటు కనెక్షన్లు ఇవ్వాలి.

వివిధ కోర్టు వివాదాల వల్ల ఇళ్ల నిర్మాణం నిలిచిపోయిన చోట్ల ప్రత్యామ్నాయాలను వెంటనే చూడాలని సీఎం ఆదేశం

కోర్టు కేసులు పరిష్కారం కాని చోట వెంటనే ప్రత్యామ్నాయ స్థలాలు చూసి ఇళ్లనిర్మాణాలు ప్రారంభించాలని సీఎం ఆదేశం

ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి అదిమూలపు సురేష్, ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ దువ్వూరి రామబాబు, టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె. విజయానంద్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, సీసీఎల్ఏ కార్యదర్శి ఇంతియాజ్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ జి లక్ష్మీ షా, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దీవాన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గాలిలో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు: నలుగురు మృతి

మెల్బోర్న్: ఆస్ట్రేలియాలో ఘోర హెలికాప్టర్ల ప్రమాదం చోటు చేసుకుంది. గాలిలోనే రెండు హెలికాప్టర్లు ఢీకొనడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

పర్యాటక ప్రదేశమైన బీచ్ సమీపంలో ఒక హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతుండగా.. మరొకటి గాలిలోకి ఎగురుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని క్వీన్స్‌లాండ్ అధికారులు తెలిపారు. ఆస్ట్రేలియా క్వీన్స్ లాండ్ లోని పర్యాటక ప్రదేశమైన గోల్డ్‌కోస్ట్‌లో సోమవారం ఉదయం ఈ ఘటన జరిగిందని చెప్పారు.

సీ పరల్డ్ థీమ్ పార్కు బీచ్‌లో ఓ హెలికాప్టర్ ల్యాండ్ అవుతోన్న క్రమంలోనే.. మరొకటి దేకఢి అవుతోంది. ఆ సమయంలోనే రెండు హెలికాప్టర్లు

(మిగతా 2లో)

అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని , ఎట్టి పరిస్థితుల్లోను రీ ఓపెన్ కాకూడదని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం మరియు పలు విషయాల పై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ముందుగా జిల్లా అధికారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత సమయంలో పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీ ఓపెన్ కాకూడదని, కాలపరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. వచ్చిన అర్జీలను కాలపరిమితిలోగ పరిష్కరించిన తరువాత దాని యొక్క ఫోటోను స్పందన పోర్టల్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు.

జిల్లాలో చనిపోయిన ఉద్యోగులు సుమారు 112 మంది కారుణ్య నియామకాలు భర్తీ చేసేందుకు వివిధ శాఖలలో పోస్టుల యొక్క ఖాళీల వివిరాలు తక్కణమే పంపాలని కలెక్టర్ అందరు విభాగాధిపతులను ఆదేశించారు.

ముఖ ఆధారిత హాజరు పై విభాగాధిపతులకు శిక్షణ :

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 1 వ తేది నుండి అందరు జిల్లా స్థాయి కార్యాలయాలకు , ఈ నెల 16 వ తేది నుండి డివిజన్ , క్షేత్ర స్థాయి ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరును రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందున విశాఖ జిల్లాలో దీనికి సంబంధించి విభాగాధిపతులకు ఎస్ ఐ సి వారిచే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ చేయుట జరిగింది. అందరు అధికారులు , ఉద్యోగులు ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని హాజరు వేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

సంజీవని - డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ కు విరాళాలు అందించిన ఉద్యోగులకు ధన్యవాదాలు :

జిల్లా యంత్రాంగం పిలుపు మేరకు నిరుపేదల సహాయార్థం ముందుకు వచ్చి సంజీవని -డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ కు విరాళాలు అందించి , ఆర్థిక సహాయం చేసిన ఉద్యోగులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ నిధి ద్వారా ఎ) అసాధారణమైన & ప్రత్యేక సందర్భాలలో వైద్య ఖర్చులు, బి) శారీరకంగా ఛాలెంజ్/మెంటల్లీ ఛాలెంజ్/ అనాథలు/ HIV మరియు లెప్రసీ పేషెంట్లు/ కోవిడ్ ప్రభావిత కుటుంబాలు మొదలైన వారికి మద్దతు, సి) అనాథలకు / ప్రత్యేకంగా గుర్తించబడిన కేసులకు ప్రాథమిక విద్య అవసరం.

డి) పేద మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక విద్య/ మద్దతు

ఇ) పౌష్టికాహార లోపం ఉన్నవారు, అనాథలు మొదలైన వారికి ప్రత్యేక పౌష్టికాహార మద్దతు.

పైన తెల్పిన అవసరముల గూర్చి, నిరుపేదలు మరియు నిరాశ్రయులు స్పందన విభాగము, కలెక్టర్ వారి కార్యాలయం, విశాఖపట్నం నందు సంప్రదించి మరియు వారి యొక్క దరఖాస్తును స్వీకరించబడునని , దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, అర్హులయిన వారికి సంజీవని డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయము చేయబడునని వెల్లడించారు.

(మిగతా 2లో)

నేటి నుంచి జర్నలిస్టుల ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైజాగ్ జర్నలిస్టుల ఫోరం.. సిఎంఆర్ , విస్టా ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ ను మంగళవారం నుంచి ఈ నెల 12 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు తెలిపారు. సోమవారం ఇక్కడ డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో కార్యదర్శి దాడి రవి కుమార్,ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్తో కలిసి శ్రీను బాబు మాట్లాడుతూ విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సౌజన్యంతో ఈ మెగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మూడు నుంచి ఇండోర్ స్పోర్ట్స్, రెడు నుంచి 12 వరకు క్రికెట్ మెగా సంబరం జరుగు తుంది అని, పోర్ట్ మైదానాల్లో ఆయా పోటీలు జరుగుతాయన్నారు.. ఇండోర్ కి సంబంధించి టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, షటిల్, క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తుండగా క్రికెట్ లో మొత్తం 11 జట్లు పాల్గొంటున్నాయని వివరించారు.

విస్టా అధ్యక్షులు ఉమా శంకర్ బాబు, ఉపాధ్యక్షులు ఎస్ నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీ ఏటిజి భాస్కర్ కోశాధికారి పి భాస్కరరావు జర్నలిస్టు ఫోరం కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా పోటీల నిర్వహణ జట్ల వివరాలను ప్రకటించారు .. ఈ కార్య క్రమంలో సభ్యులు కోశాధికారి మూర్తి, నానాజి, ఇరోతి ఈశ్వర రావు, గిరిబాబు ఎం ఎస్ ఆర్ ప్రసాద్, పి. వరలక్ష్మి, దివాకర్, శేఖర్ మంత్రి, మాధవ రావు, దేవిడ్, గయాజ్ తదితరులు పాల్గొన్నారు..

ఉదయము 9.30 గంటలకి ప్రారంభం.. మంగళ వారం ఉదయము 9.30 గంటలకి స్పోర్ట్స్ మీట్ ప్రారంభం కానుందని వీరు చెప్పారు. పోర్ట్ ఔట్ డోర్ మైదానములో ప్రారంభ వేడుకలు అట్టహాసం గా నిర్వహిస్తామన్నారు.. క్రికెట్ సంబరం 5 నుంచి 12 వరకూ జరుగుతుందని 11 జట్లు తలపడనున్నాయి అని చెప్పారు.

(మొదటి పేజీ తరువాయిలు)

పెద్ద నోట్ల రద్దు సబబే: సుప్రీం

జగలేదని ఆమె పేర్కొన్నారు. అలాగే నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన పిటిషనర్ వాదనలతో ఆమె ఏకీభవించారు. అప్పట్లో కేంద్రం ఈ నోటిఫికేషన్ జారీ చేయాల్సింది కాదని, కేంద్రం సూచనను అర్థిక పట్టించుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న తెలిపారు. కానీ ఇప్పుడు దాన్ని మార్చలేమన్నారు. దీన్ని అమలు చేసిన విధానం చట్టానికి అనుగుణంగా లేదని ఆమె తెలిపారు.

గతంలో జరిగినట్లుగానే నోట్ల రద్దును పార్లమెంటు చట్టం ద్వారా చేపట్టవచ్చని, కార్యనిర్వాహక నోటిఫికేషన్ ద్వారా కాదని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. కేంద్రం, అర్థిక సమర్పించిన పత్రాలు, రికార్డులను పరిశీలించిన తర్వాత, "కేంద్ర ప్రభుత్వం కోరుకున్నట్లు" వంటి పదబంధాలు ఆర్‌బిఐ స్వతంత్రంగా వర్తించలేదని చూపుతున్నాయి" అని జస్టిస్ నాగరత్న అన్నారు.

జననేతకు ఘన నివాళి

సోమవారం చలపతిరావు ఇంటి వద్దకు వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. చలపతిరావు మరణవార్త తెలిసిన వెంటనే ఆ విషయాన్ని తాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియజేశానని, వెంటనే ఆయన స్పందించి ప్రభుత్వ లాంఛనాలతో చలపతిరావు అంత్యక్రియలు జరిపించాలని ఆదేశించారని అమర్నాథ్ చెప్పారు. ఇప్పటికే తాను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించామని చెప్పారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పివి చలపతిరావుకు ఉత్తరాంధ్ర ప్రజలతో అభినవభావ సంబంధం ఉందని అన్నారు. సుమారు 65 సంవత్సరాలు పాటు ఆయన ప్రజల కోసం పోరాటం చేశారని, భావితరాల వారికి చలపతిరావు జీవితం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. 12 సంవత్సరాలపాటు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహించిన చలపతిరావు ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికి నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. 1950వ సంవత్సరం నుంచి విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పోరాటం సాగించారని అన్నారు. కార్మిక సంఘ నాయకునిగా పరిశ్రమల, కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారని అన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమాన్ని ముందుండి నడిపిన వారిలో చలపతిరావు ఒకరు అని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీలో చురుకైన పాత్ర పోషించి, హరిబాబు వంటి సీనియర్ నాయకులకు చలపతిరావు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత చలపతిరావుకి దక్కుతుందని అన్నారు. విశాఖ నగర తొలి మేయర్ ఎన్నికలో చలపతిరావు కీలక పాత్ర పోషించి ఆ పదవి బిజెపి కైవసం చేసుకునే విధంగా కృషి చేశారని అన్నారు. అనకాపల్లి తొలి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి వాలుగెడు స్థానాలను సాధించడంలో చలపతిరావు విశేష కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న చలపతిరావు కుమారుడు మాధవ్, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తారన్న ఆశాభావాన్ని మంత్రి అమర్నాథ్ వ్యక్తం చేశారు.

ప్రభుత్వ లాంఛనాలతో బిజేపీ మాజీ అధ్యక్షులు పీవీ చలపతిరావు అంత్యక్రియలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి అధ్యక్షులు పీవీ చలపతిరావు అంతిమ యాత్రలో బీజేపీ చీఫ్ సోమువీర్రాజు పాల్గొన్నారు.ముందుగా పీవీ చలపతిరావు భౌతిక కాయంపై భారతీయ జనతా పార్టీ పతకాన్ని ఉంచి భారత్ మాతాకీ జై అని నినాదాలు చేసారు.పీవీ చలపతిరావు ఇక లేరు అన్న విషయం తెలుసుకున్న బీజేపీ శ్రేణులు విషాద ఛాయలో మునిగిపోయారు. బీజేపీ సంయుక్త రాష్ట్ర మాజీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎన్ ఇంద్రసేనారెడ్డి,హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు,బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీయల్ నరసింహారావు,మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు,రాష్ట్ర పరిశ్రమల శాఖ మరియు ఐటి మంత్రి గుడివాడ అమర్ నాథ్,మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు,కొణతాల రామకృష్ణ,టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తదితరులు పీవీ చలపతిరావు భౌతిక కాయాన్నిసందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం స్వర్గీయ పీవీ చలపతిరావు నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభం కాగా,బీజేపీ పార్టీ కార్యాలయంలో సందర్శనకు కొద్దిసేపు ఉంచి, తర్వాత చావుల మడువు స్మశాన వాటిక లో అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగాయని పేర్కొన్నారు.

నివాళులు

మరణించిన బీజేపీ నాయకుడు పి వి చలపతి రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన రాజ్య సభ సభ్యులు జి వి ఎల్ నరసింహా రావు తదితరులు.

గాలిలో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు: నలుగురు మృతి

ఒకదాన్ని మరోటి ఢీకొనడంతో రెండు కుప్పకూలాయి. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు.

ప్రమాదంలో ఓ హెలికాప్టర్ పూర్తిగా దెబ్బతినగా.. మరో హెలికాప్టర్ పాక్షికంగా దెబ్బతింది. ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.

అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

అదేవిధముగా, ఈ సహాయ నిధికి విరాళములు ఇవ్వదలచినవారు, DD మరియు cheque రూపేన "SAN-JEEVANI -- DISTRICT RELIEF FUND" విరాళములు ఇవ్వగలరు. నగదు రూపేన స్వీకరించబడవని తెలియజేసారు.

తదుపరి కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు.సోమవారం స్పందన కార్యక్రమంలో 190 విజ్ఞప్తులు అందాయి. ఈ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ , జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, అర్డీవో హుస్సేన్ సాహెబ్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్‌టైమ్ రికార్డ్ సాధించిన పారాదీప్ పోర్టు

విజయవాడ, (పీఐబీ): పారాదీప్ కొత్త సంవత్సరాన్ని మేటి ఘనతతో ప్రారంభించింది. ఈ పోర్ట్ డిసెంబరు మాసంలో ఆల్ టైమ్ రికార్డ్ కార్గో హ్యాండ్లింగ్ నిర్వహించింది. 2022 డిసెంబర్, 2022లో పారాదీప్ పోర్టు 12.6 ఎంఎంటీల ఆల్ టైమ్ రికార్డ్ కార్గో హ్యాండ్లింగ్ జరిపింది. దేశంలోని అన్ని మేజర్ పోర్టుల చరిత్రలో ఇది అత్యధిక నెలవారీ కార్గో నిర్వహణ కావడం విశేషం. ఈ ఘనత సాధించేందుకు గాను విశేషంగా కృషి చేసిన పీపీఏ బృందాన్ని సంస్థ చైర్మన్ పి.ఎల్. హరనాథ అభినందించారు. కొత్త సంవత్సరం 2023 జనవరి నెలలోనే 100 ఎంఎంటీల కార్గో హ్యాండ్లింగ్ మార్కును దాటడానికి సిద్ధంగా ఉండడం పోర్ట్‌కి శుభప్రదం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 125 ఎంఎంటీ కంటే ఎక్కువ కార్గో హ్యాండ్లింగ్‌ను ఆల్ టైమ్ రికార్డ్‌ను సెట్ చేయడానికి పోర్ట్ సిద్ధంగా ఉంది. డిసెంబరుతో ముగిసిన సంవత్సరంలో 96.81 ఎంఎంటీల కార్గోను నిర్వహించింది. గత ఆర్థిక సంవత్సరం సంబంధిత కాలంలో ఇది 83.6 ఎంఎంటీగా నిలిచింది. ఈ సంవత్సరంలో పోర్ట్ ప్రవేశపెట్టిన వివిధ వ్యవస్థ మెరుగుదల చర్యలు గత సంవత్సరం కంటే 15.5 శాతం వృద్ధికి అజ్యం పోశాయి.

కోస్టల్ థర్మల్ కోల్ హ్యాండ్లింగ్ గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే చెప్పుకోదగిన రీతిలో 58.11 శాతం వృద్ధిని కనబరిచింది. ఇది ఓడరేవులో నిర్వహించబడుతున్న మొత్తం కార్గో పరిమాణంలో 31.56 శాతంగా ఉంది. పారాదీప్ ఓడరేవు దేశంలోనే ముఖ్య తీరప్రాంత షిప్పింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతోంది. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ మరియు హర్యానాలో ఉన్న పవర్ హౌసులకు తీరప్రాంత థర్మల్ బొగ్గును రవాణా చేయడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగుతోంది.

గృహలబ్ధిదారులతో కలిసి టిడ్కో కేలండర్‌ను ఆవిష్కరించిన జమ్మాన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏ.పి.టిడ్కో ఛైర్మన్ శ్రీ.జమ్మాన ప్రసన్న కుమార్ వారి అధికారిక పర్యటనలో భాగముగా నేడు నూతన సంవత్సరం - 2023 వేడుకలలో భాగముగా అభినవన ముఖ్యమంత్రి వర్యులు గౌరవ.శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్రములో టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ పై గత సంవత్సరాల కాలం నుండి జరిగినటువంటి అభివృద్ధిని మరియు సంవన్నులు సైతం ఆశ్చర్య పడేలా ఆయా గృహ సముదాయాలలో లబ్ధిదారులకు కల్పిస్తున్నటువంటి మౌళిక సదుపాయాలు మొదలగు అంశాలు పై ప్రజలందరికీ తెలియజేసేలా వినూత్న పద్ధతి లో టిడ్కో వార్షిక క్యాలెండర్ - 2023 ను ఛైర్మన్ గారు మరియు లబ్ధిదారుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

తదుపరి లబ్ధిదారులకు మరియు స్థానిక పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజులలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.

భారతదేశములో కేవలం ఒక్క రూపాయికే ఇళ్ళు ఇచ్చే ముఖ్యమంత్రి ఎవ్వరైనా ఉన్నారు అంటే అది కేవలం శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు మాత్రమేనని గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మరియు పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని మరి అటువంటి పేదల ప్రభుత్వం, ప్రజానాయకుడు,అభినవ ఆశాజ్యోతి అయిన మన జగనన్నను రాబోయే 30 సంవత్సరాలు కూడా వారే ఈ ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా ఉండే విధముగా మీ అందరూ ఆశీర్వదించాలని లబ్ధిదారులను మరియు ఈ బృహత్తర కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులకు కోరడం జరిగింది.

అనంతరం ఛైర్మన్ గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యములో రాష్ట్రములో నేటివరకు సుమారుగా 45వేల గృహాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని రాబోయే మరో మూడు నెలలో ఇంకొక 50 వేల గృహాలను మరియు మిగిలిన గృహాలను కూడా దశల వారీగా లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వ పక్షాన తగు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలియజేయడం జరిగింది.

పై ఈ కార్యక్రమంలో చుక్క లక్ష్మి నాయుడు, మండల పకీరు నాయుడు, తాడ్డి రమేష్,బోను రామినాయుడు పలువురు యం.పి.టి.సిలు, గ్రామ సర్పంచ్ లు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

పవన్ సూచించారు.. హరిరామజోగయ్య దీక్ష విరమించారు

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దీక్ష విరమించారు మాజీ మంత్రి హరిరామ జోగయ్య. దీక్ష విరమించాలని పవన్ కళ్యాణ్ కోరారు. దీంతో పవన్ సూచన మేరకు దీక్ష విరమిస్తున్నానని ప్రకటించారు హరిరామ జోగయ్య.

అంతకుముందు మాజీ మంత్రి చేగొండి హరి రామ జోగయ్యతో మాట్లాడాను ఇది మూర్ఖత్వ, మొండి ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్లను వేరే విధంగా సాధించుకుందామని జోగయ్యకు చెప్పాను జోగయ్య లాంటి వ్యక్తుల సలహాలు.. అనుభవం అవసరం అన్నారు పవన్ కళ్యాణ్.దీక్ష విరమించాలని జోగయ్యకు పవన్ కళ్యాణ్ ఫోన్ చేశారు. జోగయ్యకు నచ్చు చెప్పిన పవన్ దీక్ష విరమించాలని కోరారు. అన్ని రకాలుగా ఆలోచించి కార్యాచరణ రూపొందిద్దామని జోగయ్యకు పవన్ సూచించారు. మండులు కూడా వేసుకోకుండా నిరాహార దీక్షకు దిగడం బాధ కలిగిస్తోందన్నారు పవన్. ఒక్కసారిగా ఇంతటి సాహసం చేస్తే ఎలా అంటూ జోగయ్యకు పవన్ బుజ్జగించారు. పవన్ సీఎం కావాలి.. పవన్ ద్వారా రాష్ట్ర ప్రజలు బాగుండాలన్నదే తన కోరికన్నారు జోగయ్య. తాను వచ్చి జోగయ్యను కలుస్తానన్నారు పవన్. జోగయ్య మార్గ దర్శకత్వం వహించాలన్నారు పవన్. సీఎం జగన్ దిగి రావాలన్నదే తన ఆ ఆలోచనన్న జోగయ్య పవన్ సూచనకు సానుకూలంగా స్పందించారు. దిగిరావాలంటే రాజకీయంగా ఆలోచన చేద్దామన్నారు పవన్. అమరణ దీక్షలాంటివి వద్దన్న జనసేనాని కనీసం దీక్షకు విరామం ప్రకటించాలని జోగయ్యను కోరారు పవన్ కళ్యాణ్.

ఎసోఫెగస్

అనేది మన గొంతును పొట్టకు కలిపేటువంటి ఒక ట్యూబు. ఇది కండరాలతో నిర్మితమై వుండి, ఎప్పుడూ మూసుకునే ఉంటుంది. ఆహారం లోనికి తీసుకునేటప్పుడు మాత్రం తెరుచుకుని మళ్ళీ వెంటనే మూసుకుపోవాలి. అలా మూసుకుని జీర్ణాశయంలో ఉన్న ఏసిడ్, ఆహారాలను బయటకు రాకుండా ఆపి రక్షిస్తూ ఉంటుంది. ఏసిడ్ బయటకి లీక్ అయ్యి వస్తే దాన్నే మనం ఎసిడిటీ అంటాము.

భోజనం చేసే ముందు ఈ ఎసోఫెగస్ సాఫీగా తెరుచుకోవడానికి బ్రామ్మణులు చేసే "అచమనం" అనే పద్ధతిని అందరూ పాటించాలి. పరిశీలిస్తే ఈ అచమనం అనే ప్రక్రియ ఒక శాస్త్రీయ దృష్టితో అలవరచుకున్న ఆరోగ్యకరమైన విధానం అని తెలుస్తుంది. కొందరు అనుకున్నట్టు ఒక మూఢాచారం కాదు. కొంచెం నీరు తీసుకుని ఆహారం మొదలుపెడితే ఎసోఫెగస్‌కి లూబ్రికేషన్ జరుగుతుంది, ఆహారం సాఫీగా పొట్టలోకి జారుతుంది. అంతేనా? ఆలాగైతే ముందుగా కాస్త నీళ్ళుతాగి భోజనం చెయ్యమని చెప్పచ్చుగా? కేశవ నామాలు దేనికి అని అనుమానం రావచ్చు. ఈ అచమనం భోజనం చేసే ముందే కాదు, ఏ పూజచేసేటప్పుడైనా కూడా చేస్తారు. అన్నిటికీ కలిపి ఒకే ప్రాసెసుని మనకు నేర్పారు అన్న విషయాన్ని మనం గమనించుకోవాలి.

గొంతులో ఎసోఫెగస్ ఒక్కటే కాదు. సున్నితమైన శ్వాసనాళము, స్వరతంతంత్రులు వంటివి ఇనేకం ఉంటాయి. మంత్రోచ్చారణ చేయడానికి ముందు వాటికి కూడా కొంచెం ఒక నిర్దిష్టపద్ధతిలో వ్యాయామం (వార్మ్ అప్) అవసరం. దానికి భగవన్నామాలతో మొదలు పెట్టమన్నారు. అదీ ఏ నామం పడితే అది అని చెప్పలేదు. కేశవ, నారాయణ, మాధవ అని మాత్రమే అనమన్నారు.

ఎందుకంటే, "కేశవ" నామం గొంతులోనుంచి వస్తుంది. "నారాయణ" నామం నాలిక సహాయంతో వస్తుంది. "మాధవ" నామం పెదాల సహకారంతో వస్తుంది. అంటే నోటిలో అన్ని భాగాలూ ఒక ఎక్సర్సైజు అన్న మాట.

మరి నీళ్ళు చేతిలో పోసుకుని నోట్లో ఎందుకు పోసుకోవాలి? ఉద్ధరిణితో నేరుగా నోట్లో పోసుకోవచ్చుకదా? మన చేతిలో ఎప్పుడూ కొంత విద్యుత్తు (స్టాటిక్ పవర్) ఉంటుంది. ఆ చేతితో నీరు పోసుకుని మింగితే, దానితో చేతిలో ఉన్న విద్యుత్తు, నోటిలోకి పొట్టలోకి ప్రవహించి అన్నిటినీ ఉత్తేజపరచి, సమతుల్యం చేస్తుంది. దానితో ఆహారం స్వీకరించడం తేలికవుతుంది. అలాగే కంఠలో ఉన్న స్వరతంతంత్రులు కూడా ఉత్తేజితం అవుతాయి. ఇది ఒక దృక్పథం. కొందరు మరొక విధంగా చెప్పవచ్చు. కానీ ఈ విధానంలో ఒక శాస్త్రీయత (మనకి పూర్తిగా అర్థం కాకపోయినా) కనిపిస్తుంది.

ఇలాగే ఇంకా మనలో చాలా ప్రశ్నలు సహజంగానే రావచ్చు. వస్తాయి. రావాలి. ఐతే అన్నిటికీ మనకు సమాధానం వెంటనే దొరుకకపోవచ్చు. అంటే దాని వెనుకనున్న నాలెడ్జిని మనం కోల్పోయాము. కనుక తిరిగి సంపాదించుకోవాలి అని ప్రయత్నిస్తే, సమాధానాలు అన్నీ ఒకరోజుకి దొరుకుతాయి.

PS: ఒక శాస్త్రీయవిధానాన్ని సింపులుగా మూఢనమ్మకం అని కొట్టేయడాన్ని మించిన మూఢనమ్మకం మరొకటి వుండదేమో.

స్పందనకు 185 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్ల..అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టరు ప్రభుర్ జైన్, డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎస్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్వీఎస్ సుబ్బలక్ష్మితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం 185 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని..ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి వాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కార నివేదికకు అర్జీ దారి సమస్య పరిష్కారానికి సంబంధించిన పోటోలను తప్పనిసరిగా జత చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం
మంగళవారం 03-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం
తిథి : శు. దశమి సా. 06.33
నక్షత్రం : భరణి మ. 12.48
వర్జ్యం : ఉ. 08.38 ల 10.18 వ

ఉభయగోదావరి జిల్లాల క్షేత్ర ప్రచార అధికారిగా శ్రీరామ మూర్తి కందాళ ఐఐఎస్

విజయవాడ, (పీఐబీ): కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (కేంద్ర సమాచార విభాగం), కాకినాడ క్షేత్ర కార్యాలయ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ (క్షేత్ర ప్రచార అధికారి)గా శ్రీరామ మూర్తి కందాళ ను నియమిస్తూ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు విజయవాడలోని పత్రికా సమాచార కార్యాలయంలో పీఐయూ అండ్ కమ్యూనికేషన్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కెఎస్ఆర్ మూర్తి, ఉభయ గోదావరి జిల్లాల క్షేత్ర ప్రచార అధికారిగా ఈరోజు బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇండియన్ ఇన్సర్వీసెస్ సర్వీస్ (ఐఐఎస్) అధికారి. గతంలో గుంటూరు-కృష్ణా జిల్లాల క్షేత్ర ప్రచార అధికారిగా ఈయన బాధ్యతలు నిర్వహించారు.

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (కేంద్ర సమాచార విభాగం) గురించి :

భారత ప్రభుత్వ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సి.బి.సి) పని చేస్తుంది.

ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతి రెండు జిల్లాలకు కలిపి ఓ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (కేంద్ర సమాచార విభాగం) ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం, విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు లో ఈ కార్యాలయాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అంటే మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేసే బాధ్యతను ఈ కార్యాలయాలు నిర్వర్తిస్తుంటాయి. ప్రచార చిత్రాల ప్రసారం ద్వారా, సమావేశాలు, ఎగ్జిబిషన్లు తదితర మార్గాల్లో గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ పథకాల వివరాలను చేరవేస్తుంటారు.

జగనన్న కాలనీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.సి .మల్లికార్జున అధికారులను ఆదేశించారు . సోమవారం సాయంత్రం వీఎంఆర్డీఎ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు , జెడ్పీలు, హౌసింగ్ , సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జోనల్ వారీగా ఇళ్ల మంజూరు , కొత్త నిర్మాణ ప్రతిపాదనలు , మొత్తం గ్రౌండింగ్ చేసిన ఇళ్ళు , ఇసుక డిపాలు , వీఎంఆర్డీఎ చేపడుతున్న మౌలిక సదుపాయాలపై చర్చించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు- పేదలందరికి ఇంటి నిర్మాణం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో విశాఖ జిల్లా కోర్టు కేసుల కారణంగా ఇళ్ల నిర్మాణంలో వెనుకబడి ఉన్నామని , రెట్టింపు వేగంతో అధికారులు పనిచేయాలని అన్నారు . సొంత ఇల్లు లేని వారికి ప్రభుత్వం అందించిన స్థలాల్లో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. జియో టాగింగ్ , రిజిస్ట్రేషన్ పనులు వేగవంతం చేయాలన్నారు . ప్రారంభం కాని ఇళ్లని వెంటనే మొదలు పెట్టాలన్నారు. లిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న గృహాలన్నీ బేస్మెంట్ స్థాయికి తీసుకు రావాలన్నారు. బేస్మెంట్ లెవెల్ అంతకన్నా ఎక్కువ స్థాయిలో ఉన్న గృహాలన్నీ రూఫ్ క్యాస్టింగ్ స్థాయికి తీసుకురావాలన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టుకునే వాళ్లకు రూ.35 వేలు రుణం అందించాలన్నారు. ఎస్ హెట్ జి రుణాల కొరకు బ్యాంకు అకౌంట్లు తక్షణమే తెరవాలని ఆదేశించారు . అలాగే ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి స్టేజ్ అప్డేషన్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంట్ లను లేబెట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేసేలా చూడాలని, సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ ఏజెన్సీలు పక్కా ప్రణాళికతో పనులు చేసి సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రతి వారం ఇళ్ల నిర్మాణ ప్రగతిలో వృద్ధి కనిపించాలని అధికారులను , ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రగతికి సంబంధించి డేటా ఎప్పటికప్పుడు అప్డేట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఫేస్ 1 లో పూర్తి కాబడిన ఇళ్లకు అన్ని సదుపాయాలు కల్పించాలని , వార్డ్ సచివాలయాలలో పని భారం బాలన్స్ చేయాలని హౌసింగ్ పీడీ కి ఆదేశించారు. వీఎంఆర్డీఎ కి సంబంధించి అన్ని లేబెట్లలో భూమి చదును పనులు పూర్తి చేయాలన్నారు. నీట ట్యాంకులు , రాత్రి పూట పనిచేసేందుకు లైట్లు , గోదాముల నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డీ శ్రీనివాసరావు , వీఎంఆర్డీఎ చీఫ్ ఇంజనీర్ , అధికారులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 03-01-2023

అమ్మాయిలు జాగ్రత్త...

నీవు ప్రేమించడం తప్పు లేదు. నీవు ప్రేమలో మోసపోవడం తప్పు. నీవు పెళ్లి చేసుకోవడం తప్పు లేదు. నీ మతం కాని వారితో వివాహం చేసుకొని ఇబ్బందులు పడటం తప్పు. నీ ప్రేమ మధ్యలో ఉన్న మీ తల్లిదండ్రులను గుర్తించాలి. నీ తల్లిదండ్రులకు. నీ ప్రేమ వ్యవహారం తెలియజేయాలి.

ఎందుకంటే అబ్బాయిలు కంటే అమ్మాయిలు ఎక్కువగా ప్రేమలో మోసపోతున్నారు. సంపాదన పని మీద అవగాహన. కుటుంబం మీద అవగాహన. లేని అబ్బాయిలు వలన అమ్మాయిలు ప్రేమలో మోసపోతున్నారు. నీ స్కూలు మీద నమ్మకముతో బంటరిగా నీకు స్కూలుకు పంపిస్తున్నారు.

నీ స్కూల్ ఎగ్జామ్ సెంటర్ కు. నీ జాబ్ కంపిటిటివ్ సెంటర్ కు. నీ ఫ్రెండ్స్ పుట్టిన రోజులకు. నీ ఫ్రెండ్స్ పెళ్లిల్లు కు. నీ విహార యాత్రలకు. నీ దూరం చదువులకు.. నీ దూరంగా ఉన్న హాస్టల్ కు.. నీకు నచ్చిన సినిమాకు.. నీకు తోడుగా.. నీ తల్లిదండ్రులు. నీ అన్న తమ్ములు.. నీ పెళ్ళైన అక్కలు నీతో ఉండవలసిన పరిస్థితి.

ఎందుకంటే. నీవు అమ్మాయి కాబట్టి. నీకు ఎదిరించే శక్తి లేదు కాబట్టి. నీకు సిగ్గు ఎక్కువ కాబట్టి.. నీవు సమాధానం చెప్పలేవు కాబట్టి.

బినీకు తోడుగా. నీ తల్లిదండ్రులు. నీ అన్న తమ్ములు. నీ పెళ్ళైన అక్కలు నీతో ఉండవలసిన పరిస్థితి. నీ వెంట ప్రేమించి తిరిగే వాడు... అల్లరి వాడు కావచ్చు. సోమరితనం కావచ్చు ఏ పని లేని వాడు కావచ్చు... చదువు లేని వాడు కావచ్చు.. మూర్ఖత్వం కలవాడు కావచ్చు. అబద్ధాలు ఆడే వాడు కావచ్చు. జూదగాడు కావచ్చు. మత్తుపదార్థాలు సేవించే వాడు కావచ్చు. ఇతర అమ్మాయిలను ప్రేమించే వాడు కావచ్చు అని.

నీకు తోడుగా.. నీ తల్లిదండ్రులు. నీ అన్న తమ్ములు. నీ పెళ్ళైన అక్కలు నీతో ఉండవలసిన పరిస్థితి.

నీవు ప్రేమించే వాడు. నీ వరస బంధువు అయి ఉండాలి. నీ కులం అయి ఉండాలి. నీ మతము అయి ఉండాలి. అని గమనించడం మంచిది.

ఎందుకంటే.. నీవు పెరిగే వాతావరణం. నీ అమ్మ చేతి వంటలు. నీ తల్లిదండ్రులు ప్రేమ జీవితం. నీ కులం జీవన శైలి. నీ మతం ఆచార వ్యవహారాలు. నీవు పూజించే దేవుళ్ళు. నీ జీవితం పై ప్రభావం ఉంటుంది కాబట్టి... నీ మతము మారితే.. నీ కులము మారితే.. నీ అలవాట్లు నీ చేతిలో ఉండవు. నీ పూజలు నీ చేతిలో ఉండవు.. నీ ఆహారం నీ చేతిలో ఉండవు.. నీ వంటలు నీ చేతిలో ఉండవు. నీ దైవ దర్శనం నీ చేతిలో ఉండవు. నీ తల్లిదండ్రులు నీ చేతిలో ఉండరు. నీ బంధువులు నీ చేతిలో ఉండరు. కాబట్టి.. నీవు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. నీవు గమనిస్తే. నీ జీవితం.. నీ అదుపులో ఉంటుంది.

అబ్బాయిలకు మీసాలు... గెడ్డాలు... మాత్రమే వస్తాయి...బిలి

వాటిని తీసుకోవడం సులభం...బిలి

పెగ్నెంట్ రాదు అని గమనించాలి...బిలి

అమ్మాయిలని లవ్ చేసి ఇద్దరు పిల్లలను కన్నాక. మ్యేసిన అబ్బాయిలు వార్తలు. చంపేసిన వార్తలు. వేరే అమ్మాయితో తిరిగే వార్తలు. నిత్యం గొడవలు పడే వార్తలు. విడిచిపెట్టి పారిపోయే వార్తలు. మత్తులో పడే భర్త వార్తలు. దొంగతనం చేసే భర్త వార్తలు. చూస్తున్నారు.

ప్రేమ అంటూ అమ్మాయిల వెంట తిరిగి... అమ్మాయిలు జీవితాలను నాశనము చేస్తున్న అబ్బాయిలు చూస్తున్నారు.

మోసపూరిత ప్రేమ వ్యవహారంపై... ప్రతి తల్లిదండ్రులకు.. అమ్మాయిలకు. అబ్బాయిలకు.. కుల పెద్దలకు.. మత పెద్దలకు.కౌన్సెలింగ్ ప్రభుత్వం ఇవ్వడం మంచిది.

మా అమ్మాయి.. మా అబ్బాయి.

అలాంటిది కాదు.ఇలాంటిది కాదు... అని అశ్రద్ధ చేయడం తల్లిదండ్రులు చేయడం పద్ధతి కాదు.. ప్రేమ వ్యవహారం లో చేతులు కాలాక ఆకులు పట్టుకోవడము వలన లాభము లేదు. యవ్వన వయస్సు లో ఉన్న పిల్లలకు అంతా మంచిగానే కనపడతారు. తెలిసి తెలియని వయస్సులో ప్రేమలో మోసపోతారు. ప్రేమలో పడే పిల్లలు కాపాడే బాధ్యత ప్రభుత్వం పైన... సమాజము పైన వుంది. మీ పిల్లలను కాపాడే బాధ్యత..

నీ చేతిలో ఉంది. ప్రేమలో మోసాలు. వ్యక్తిగత బావ వ్యక్తికరణలు... వంటివి పాఠ్య పుస్తకాల్లో ఒక శాస్త్రం గా తీసుకుని రావాలి. అప్పుడే పిల్లలకు.... అవగాహన పెరుగుతుంది. ఆలోచనలు పెరుగుతుంది. భద్రత పెరుగుతుంది. ప్రేమించడం తప్పు కాదు. ప్రేమలో మోసపోవడం తప్పు.

జైన్ తేరాపంత్ జాతీయ సమావేశం

జైన్ తేరాపంత్ ధర్మసంఘ కార్యకలాపాల ప్రచారం కోసం అధికారిక సోషల్ మీడియా చొరవ అయిన JTN జాతీయ సమావేశం నిర్వహించబడింది.

JTN యొక్క ఆరవ ప్రతినిధి సమావేశం, అఖిల భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ యొక్క సోషల్ మీడియా ప్రచార చొరవ, ఆచార్య మహాశ్రమన్ అధ్యక్షతలో నిర్వహించబడింది. సెషన్‌లో, ఆచార్య మహాశ్రమన్ స్ఫూర్తిని అందిస్తూ, JTN తేరాపంత్ ధర్మసంఘ సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయడానికి సంక్షేమ మండలి యొక్క గుర్తింపు పొందిన, విశ్వసనీయమైన మరియు అధీకృత చొరవ అని అన్నారు.

జైన్ ప్రెసిడెంట్ జయేష్ మెహతా, జనరల్ సెక్రటరీ పవన్ మండోత్, ఆర్గనైజేషన్ మినిస్టర్ శ్రేయాస్ కొఠారీ, జెటిఎన్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ అభిషేక్ పోఖర్నా అభేయూష్ జాతీయ అధ్యక్షుడు పంకజ్ దగా అధ్యక్షతన జరిగిన ఈ కన్వెన్షన్‌లో దేశం నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులకు జెటిఎన్ పిన్ మరియు కన్వెన్షన్

కిట్ ఇచ్చి స్వాగతం పలికారు. రెండు రోజుల సెషన్‌లో ఏడాది పని, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు.

ఈ సెషన్‌లో లివిశాఖపట్నంలి నుండి లిగౌతమ్ నహర్‌లి పాల్గొన్నారు లిగౌతమ్ నహర్‌లి ప్రత్యేక సేవలకు ప్రశంసా పత్రం అందించి సత్కరించారు. ఆచార్య శ్రీ మహాశ్రమంజ సమక్షంలో తొలిరోజు వేదిక కార్యక్రమంలో సూపర్‌జైల్ ముని యోగేష్ కుమార్, ముని నాయకుమార్‌ల ప్రోత్సాహం, డిజిటల్ మార్కెటింగ్‌పై రసిక శిక్షణ, భక్తిరసం సాయంత్రం ప్రముఖ గాయకుడు పంకజ్ భండారి భక్తిగీతాలతో ప్రజలను ఉర్రూతలూగించారు.

రెండవ రోజు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ చేతన్ జైన్, ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ నిలేష్ సంచేటి "ప్రత్యేక కార్యకర్తగా ఎలా మారాలి" అనే అంశంపై ప్రసంగించారు మరియు గ్రాఫిక్ డిజైన్‌పై ప్రతినిధులకు నరేష్ జంగిడ్ శిక్షణ ఇచ్చారు.

ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 70 మందికి పైగా ప్రతినిధులు పాల్గొని ప్రశంసాపత్రాలతో సత్కరించారు. JTN ప్రత్యేకించి తేరాపంత్ ధర్మసంఘ యొక్క కేంద్ర సమాచారాన్ని అలాగే విదేశాలకు వెళ్లే సాధువులు మరియు సాధుల ప్రత్యేక ఉపన్యాసాలు, ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా వివిధ ప్రాంతాల్లో నిర్వహించబడే సమాఖ్య కార్యక్రమాలను ప్రచారం చేస్తుంది. ఇది తేరాపంత్ ధర్మసంఘ యొక్క అధీకృత మరియు విశ్వసనీయ సోషల్ మీడియా చొరవ.

తేరాపంత్ యూత్ కౌన్సిల్ సర్దార్‌పురా అధ్యక్షంలో జరిగిన ఈ సెషన్‌లో కౌన్సిల్ ప్రెసిడెంట్ మహావీర్ చోప్రా, మంత్రి నిర్మల్ చలానీ, కోఆర్డినేటర్ నరేంద్ర సేథియా నేతృత్వంలో పలువురు యువకులు అహోరాత్రులు శ్రమించి సెషన్‌ను విజయవంతం చేశారు. సెషన్‌లో సంజయ్ వైద్‌మెహతా, పవన్ పుల్వాగర్, నార్దన్ ఓస్వాల్, జయంత్ సేథియా, మీనాక్షి సురానా, కరుణ కొఠారి, మోనికా చోరాడియా వివిధ సెషన్‌లను నిర్వహించారు...

ఉచిత బియ్యం పంపిణీ ప్రారంభం

విజయనగరం: రేషన్ కార్డులపై ఇప్పటివరకు కిలో రూ.1 చొప్పున అందిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని, జనవరి నుంచి లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. జిల్లాలో ఉచిత బియ్యం పంపిణీ ఇప్పటికే ప్రారంభమయ్యిందని చెప్పారు. ఎప్పటిలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న 370 ఎండియు వాహనాల ద్వారా, లబ్ధిదారుల ఇళ్లవద్దకే తీసుకువెళ్లి, ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బియ్యం తీసుకొనేటప్పుడు, ఎండియు వాహనదారుడికి, పండగ మామూలు, లేదా ఇతరత్రా రూపేణా ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని, అలా వసూలు చేసినవారిపై కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ బియ్యాన్ని ఎవరికైనా విక్రయించినా, ప్రక్కదారిపట్టించినా చట్టప్రకారం నేరమని, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ సరఫరా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని లబ్ధిదారులు తప్పనిసరిగా వినియోగించాలని కోరారు. బియ్యం సరఫరాకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే, కాల్ సెంటర్ 1967, టోల్ ఫ్రీ నెంబరు 18004250082 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని సూచించారు. సంక్రాంతి పండగను దృష్టిలో ఉంచుకొని ఈ నెలలో అరకిలో పంచదార రూ.17కు, కిలో కందిపప్పు రూ.67 చొప్పున కార్డు దారులందరికీ సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 5,71,000 బియ్యం కార్డులు ఉన్నాయని, అలాగే అర్హులైన వారు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జిల్లాలో కొత్తగా 2,700 బియ్యం కార్డులు మంజూరయ్యాయని తెలిపారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటికే దాదాపు లక్ష 50వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగిందని జెసి చెప్పారు. సంక్రాంతి పండగ లోపే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. గత ఏడాది ఇదే సమయానికి కేవలం 10వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే సుమారు 20వేల టన్నుల సిఎంఆర్ కూడా పూర్తయ్యిందని చెప్పారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి, రూ.110 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని చెప్పారు. వాస్తవానికి 21 రోజుల్లో ధాన్యం డబ్బులు చెల్లించాల్సి ఉండని, కానీ 10 నుంచి 15 రోజుల్లోనే వారికి చెల్లించడం జరుగుతోందని అన్నారు. రైతులు సొంతంగా రవాణా వాహనాలను సమకూర్చుకున్నా, గోనె సంచులు కొనుగోలు చేసుకున్నా, ఆ డబ్బులు కూడా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. ఇలా ఇప్పటివరకు సుమారు రూ.20 లక్షలను జమ చేశామన్నారు. ధాన్యం అన్‌లోడింగ్ ఛార్జీలు కూడా రవాణా ఛార్జీల్లోనే కలిపి ఉంటాయని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేశామని, నిత్యం ఈ కమిటీలతో చర్చిస్తూ, ఏమైనా సమస్యలు ఉత్పన్నం అయితే, పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఒకటి రెండు మండలాల్లో ధాన్యం రంగుమారాయని, వీటిని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. సూపర్ ఫైన్ రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మిల్లులవద్ద సమస్య రాకుండా కస్టోడియన్ అధికారులను నియమించామని చెప్పారు. తూకంలో ఎక్కడా ఒక్క కిలో కూడా అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, అలా ఎవరైనా డిమాండ్ చేస్తే, తమకు ఫిర్యాదు చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముందుగా ఆర్‌బికె ద్వారానే తూకం వేసి, ట్రక్ షీట్లను జనరేట్ చేయడం జరుగుతోందని, అందువల్ల అదనంగా ధాన్యాన్ని తీసుకొనే అవకాశం కూడా లేదని చెప్పారు. రైతులు ఆర్‌బికెలను సంప్రదించి, వారి సూచనలకు అనుగుణంగా, తమవద్ద నున్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని జెసి అశోక్ కోరారు.

జనవరి 3వ తేదీ న 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెసు ను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాన మంత్రి

విజయవాడ, (పీఐబీ): ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023వ సంవత్సరం లో జనవరి 3వ తేదీ నాడు ఉదయం 10 గంటల 30 నిమిషాల వేళ లో వీడియో కాన్ఫరెన్స్ మాధ్యం ద్వారా 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (ఐఎస్ సి) ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఈ సంవత్సరం ఐఎస్ సి లో ప్రధానమైన ఇతివృత్తం గా "మహిళల కు సశక్తీకరణ కల్పన తో సహ నిరంతర అభివృద్ధి సాధన కోసం విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక విజ్ఞానం అందదండ లను పొందడం" అనే దానిని ఎంపికచేయడమైంది. ఈ మహాసభ నిర్వహణ క్రమం లో నిరంతర అభివృద్ధి, మహిళ ల సశక్తీకరణ మరియు వీటిని సాధించడం లో విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక విజ్ఞానం ల పాత్ర అనే అంశాల పై చర్చ లు చోటు చేసుకొనున్నాయి. ఈ మహాసభ లో పాల్గొనే మహిళల కు సైన్స్, టెక్నాలజి, ఇంజినియరింగ్, మేథమేటిక్స్ (ఎస్ టిఇఎమ్) సంబంధి విద్య, పరిశోధన పరమైన అవకాశాలు, ఇంకా ఆర్థిక భాగస్వామ్యం వరకు సమానమైన అవకాశాల ను అందజేసే పద్ధతుల ను వెతకే ప్రయాసల తో పాటు గా శిక్షణ, పరిశోధన మరియు పరిశ్రమ రంగాల లోని ఉన్నత స్థాయిల లో మహిళల యొక్క సంఖ్య ను పెంపు చేయడం కోసం అనుసరించవలసిన మార్గాల పైన కూడా చర్చల ను మరియు వాదోపవాదాల ను జరపనున్నారు. విజ్ఞాన శాస్త్రం లో మరియు సాంకేతిక విజ్ఞానం లో మహిళ ల తోడ్పాటు ను కళ్లకు కట్టేటందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రదర్శనల లో భాగం గా ప్రసిద్ధ మహిళా శాస్త్రవేత్త లు ఉపన్యాసాల ను ఇస్తారు.

ఐఎస్ సి తో పాటు గా అనేక ఇతర కార్యక్రమాల ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. బాలల్లో విజ్ఞాన శాస్త్ర సంబంధమైన ఆసక్తి ని మరియు స్వభావాన్ని ప్రోత్సహించడంలో సాయపడేందుకు గాను చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెసు ను కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇక ఫార్మర్స్ సైన్స్ కాంగ్రెస్ యేమో బయో- ఇకానమి ని మెరుగుపరచడానికి మరియు వ్యవసాయం వైపునకు యువతీయువకుల ను ఆకర్షించడానికి ఒక వేదిక ను అందించనుంది. ట్రైబల్ సైన్స్ కాంగ్రెసు ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ట్రైబల్ సైన్స్ కాంగ్రెస్ ఆదివాసి మహిళల సశక్తీకరణ పైన కూడా శ్రద్ధ ను వహిస్తూనే, స్వదేశీ ప్రాచీన జ్ఞాన ప్రణాళిక మరియు అభ్యాసం లాలూకు విజ్ఞాన శాస్త్ర పద్ధతుల ను దాటిచేస్పేందుకు ఒక వేదిక ను కూడా అందించనున్నది.

ఈ విధమైనటువంటి కాంగ్రెస్ యొక్క ఒకటో సమావేశాన్ని 1914వ సంవత్సరం లో ఏర్పాటు చేయడమైంది. ఐఎస్ సి తాలూకు 108వ వార్షిక సభ ను రాష్ట్రసంత్ తుకోజీ మహారాజ్ నాగ్ పూర్ యూనివర్సిటి లో నిర్వహించడం జరుగుతుంది. ఈ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం లో తన శతాబ్ది ని కూడా జరుపుకొంటోంది.

స్పందనకు 106 వినతులు

విజయనగరం: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన వినతుల కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 106 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 69 ఉన్నాయి. డి.ఆర్.డి.ఎ కు 13, హౌసింగ్ కు 6, మున్సిపల్ శాఖ కు 6, వైద్య శాఖ కు 5, పంచాయతీ రాజ్ 7 చొప్పున వినతులు అంది. పించన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

సచివాలయ సిబ్బందికి శాఖాధిపతుల నియంత్రణ:

స్పందన అనంతరంకలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఇక పై ఎం.పి.డి.ఓ లేదా మున్సిపల్ కమీషనర్ల నియంత్రణ లో పని చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కొరవడకుండా ఉండేందుకు సచివాలయ సిబ్బందిని హెచ్.ఓ.డి లు నియంత్రించాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ లు, వి.ఆర్.ఓ లు, సర్వేయర్ లు, ఇంజనీరింగ్ సహాయకులకు ఓ.డి లు వేస్తే కాపీ ను తప్పనిసరిగా సి.పి.ఓ కు మార్క్ చేయాలన్నారు. ఎవరిని డి.డి.ఓ లుగా నియమించాలనేది ఎం.పి.డి.ఓ మాదాలన్నారు. ఆ మేరకు త్వరలో సర్కులర్ వ్వనున్నట్లు తెలిపారు. ప్రత్యేకాధికారులు మండల స్థాయి అధికారులతో సమీక్షించుకోవాలని తెలిపారు.

చిరుధాన్యాల సాగుతో ఉత్తమ లాభాలు

విజయనగరం: వ్యవసాయ శాఖ, స్వయం సహాయ సంఘందా్వరా అంతర పంటల సాగుకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి పేర్కొన్నారు. ప్రపంచ చిరు ధాన్యాల సంవత్సరంగా ఈ ఏడాది ప్రకటించిన సందర్భంగా సోమవారం స్పందన ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ పంటల చిరుధాన్యాల ప్రదర్శన, ఆర్గానిక్ పద్ధతి లో పండించిన పలు రకాల కూర గాయల ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ మూడో పంట క్రింద చిరు ధాన్యాల సాగు చేస్తున్నారని, రైతుకు ఇది ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. దేసీ రకాలకు మార్కెట్ లో చాగిరాకీ ఉందని రైతులు వాటి పై దృష్టి పెట్టాలన్నారు. అంతర్ పంటల సాగు వలన రెగ్యులర్ గా వేసే పంటకు ఎలాంటి నష్టం జరగకుండా అదనపు లాభం వస్తుందని అన్నారు. ప్రదర్శనలో బెల్లం, పసుపు, కారం పొడి, ఎర్ర బియ్యం, నల్ల బియ్యం, బ్రౌన్ రైస్, తో పాటు సన్న బియ్యం పలు వెరైటీ లను, కొర్రలు, సామలు, ఉలవలు, చోళ తదితర చిరు ధాన్యాలను ప్రదర్శించారు. ధరలు మార్కెట్ ధరల కన్నా తక్కువగా ఉండడం తో స్పందనకు విచ్చేసిన కక్షిదారులు , అధికారులు కొనుగోలు చేసారు. ఒక్క రోజే రైతులు సుమారు 17 వేల రూపాయల సరుకులు గంట లో విక్రయించారు.

ఉత్తర ద్వారంను ప్రారంభించిన అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం దేవునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనాన్ని అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ పరిశీలకుడుదాడి రత్నాకర్ అచ్యుత దంపతులు 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు, ఆలయ కార్య నిర్వహణ అధికారిని రమాబాయితో కలిసి ఉత్తర ద్వారాన్ని ప్రారంభించారు. పిరిని ఆలయ అర్చకులు పులకంద%శీ%విజయబాబు, పులకందం గిరిబాబు, పులకందం ప్రసాద్, పులకందం రాజేష్, ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ప్రసాదాలు అందజేశారు అనంతరం రత్నాకర్ మాట్లాడుతూ అత్యంత వైభవంగా ఏకాదశి నాడు వైకుంఠ ద్వారాన్ని ఏర్పరిచి ఉత్తర ద్వారం నుండి భక్తులు స్వామివారిని దర్శనం చేసుకునేందుకు ఏర్పాటులు చేశారని , ముక్కోటి ఏకాదశి పర్వదినమున భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని ఈ కొత్త సంవత్సరం వారికి సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోటిపల్లి బేజి బాబు, పి ఎస్ కే నాయుడు, భీమెట్టి వర కుమార్, కర్రి వెంకట్రావు,రేపాక ఇంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సరైన పరిష్కారం చూపాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్పందనలో ప్రజలు పెట్టుకునే అర్జీలకు వారు సంతృప్తి చెందే విధంగా సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జిటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు లతో కలసి స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు.

స్పందన లో 120 అర్జీలను ప్రజలు అందజేసారు.

కొమరాడ మండలం మర్కుండపుట్టి గ్రామానికి చెందిన జి. త్రినాథ్ మరియు ఇతరులు R&R ప్యాకేజ లో మంజూరైన నిర్వాసితులు గృహనిర్మాణం చేసుకున్న వారికి ఇంటి నిర్మాణ బిల్లులు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.లికురుపాం మండలం లక్ష్మీనగర్ గ్రామంలో ఇల్లు నిర్మించుకొనుటకు పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు ఇప్పి0చవలసిందిగా జి. గౌరిశంకర్, ఇతరులు కోరారు. గరుగుబిల్లి మండలం కొండివలస గ్రామస్తుడు ఏ. అప్పలనాయుడు మా గ్రామానికి అతి సమీపంలో అనగా సుమారు 100 మీటర్ల కంటే తక్కువ దూరంలో, ప్రధాన రహదారిని ఆనుకొని చెత్త సేకరణ కేంద్రం పెట్టడం వలన ప్రజలు ఇబ్బందికి గురువుతున్నారు కావున చెత్త సేకరణ కేంద్రాన్ని వేరే ప్రా0దానికి తరలించమని దరఖాస్తు అందజేశారు.లిపార్వతీపురం పట్టణానికి చెందిన దామినేని గాయత్రి తన భర్త ప్రభుత్వ బాలికల హైస్కూలు నందు వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారని గత రెండు నెలలుగా మండల ఎడ్యుకేషన్ అధికారి జీతభత్యములు నిలిపివేసారని, దానివలన తమ కుటుంబం ఆర్థిక యిబ్బందులు ఎదుర్కొంటుందని, వెంటనే జీతభత్యములు అందజేయాలని అర్జీ అందజేసారు. లిబామిని మండలం బత్తిలి గ్రామం నకు చెందిన అప్పలనాయుడు 2019లో ఇల్లు మంజూరు చేసారని, ఇల్లు కట్టుకున్నానని కానీ నాకు ఇంత వరకు గృహ నిర్మాణా బిల్లు జమ కాలేదు అని దరఖాస్తు అందజేశారు.లిసీతానగరం మండలం రెడ్డివానివలస గ్రామంలో గల భూమి జరాయితి రిజిస్టర్ డాకుమెంటు కలవు, మా భూమి రామవరం రెవిన్యూ లో సర్వే నెంబర్ 1/7 డి పట్టా గా మారింది మా భూమిని మరల రీ సర్వే జరిపి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని ఆర్. శివునాయుడు, ఇతరులు కోరారు.లిమక్కువ మండలం చెముడు గ్రామానికి చెందిన జ.భూషణరావు వెంగళరాయి సాగర్ కుడి ప్రధాన కాలువ పై మాదుము మంజూరు చేయాలని కోరారు.లిసీతానగరం మండలం సీతానగరం గ్రామానికి చెందిన యల్.బుజ్జి జగనన్న గృహ నిర్మాణం క్రింద ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.లిపిళ్ళన్న ప్రతిభావంతులుకు కలెక్టరు కార్యాలయంలో సెల్లారు హాలు నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిజె. వెంకటరావు వారి నుండి అర్జీలు స్వీకరించారు.

పార్వతీపురం నగరం గట్టువీధికి చెందిన జ.సత్యవతి అర్థిక సహాయం అందించవలసినదిగా అర్జీ అందజేసారు. పార్వతీపురం పట్టణానికి చెందిన డి. జగన్నాధం సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని కోరారు.కొమరాడ మండలం

నాయుడువలస గ్రామానికి చెందిన ఏ. గంగునాయుడు సదరం సర్టిఫికెట్ మంజూరు చేసి పెన్షన్ ఇప్పించవలసింది కోరారు.పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామానికి చెందిన జి. సింహాద్రి రెండు సంవత్సరాలనుండి పక్షవాతంతో బాధపడుతున్నానని, పెన్షను యిప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి జగన్నాధరావు, జిల్లా విధ్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణ జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా సీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎస్ మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జ.వరహాలు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఔషధ కేంద్రాణ అధికారి ఏ.లావణ్య, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. క్రిను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, జిల్లా పరిశ్రమల అధికారి పి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

జమ్మూలో ఇళ్లలోకి దూరి ఆధార్ తో గుర్తించి హిందువుల హత్య

పండిట్లు ఊచకోత.. వేలాదిగా హిందువుల వలస.. పొట్టకూటికి వచ్చినవారైనా సరే హిందువని తెలిస్తే దారుణ హత్య.. కూలీలని కూడా కనికరం లేని ఉగ్ర కావరం.. ఇదీ జమ్మూకశ్మీర్ లోని కశ్మీర్ లోయలో అరాచకాండ. మూడు దశాబ్దాల కిందట సాగించిన ఈ మారణకాండ ఇటీవల మళ్లీ చెలరేగుతోంది. జమ్ములో ఉగ్రవాదులు తెగబడ్డారు.

ఇప్పటివరకు కశ్మీర్ లోయకే పరిమితమైన తీరులో జమ్ములో విరుచుకుపడ్డారు. హిందువులే లక్ష్యంగా అరాచకం రేపారు. ఎవరూ అనుకోని విధంగా కొత్త సంవత్సరం సాయంత్రం వేళ ఇళ్లలోకి చొరబడి కాల్పి చంపారు. రాజౌరీలో జరిగిన ఈ ఘటన వెనుక వాస్తవాలు ఒక్కొటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటివరకు నలుగురు చనిపోయిన సంగతి తెలిసిందే, అనూహ్య ఘటనతో అప్రమత్తమైన భద్రతా దళాలు ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు భద్రతాబలగాలు భారీగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.

చలికాలం సాయంత్రం వేళ..

దట్టంగా మంచు కురుస్తున్న కశ్మీర్ లో ప్రస్తుతం సాయంత్రానికే చీకటిపడే పరిస్థితులు. అలాంటి సమయంలో ఉగ్రవాదులు ఆదివారం రాత్రి 7 గంటలకు రాజౌరీలోని హిందువుల ఇళ్లకు చొరబడి కాల్పులు ప్రారంభించారు. ముందుగా ఆధార్ కార్డు ద్వారా వారు హిందువులా? కాదా? అని పరిశీలించారని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. దీన్నిబట్టే.. హిందువులే టార్గెట్ గా ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారని స్పష్టమవుతోంది. వాస్తవానికి ఉగ్రవాదం అధికంగా కశ్మీర్ లోయకే పరిమితం. జమ్ము కానీ అటువైపున ఉండే లద్దాఖ్ లోని ఉగ్ర కార్యకలాపాలకు అస్కారం తక్కువ. కానీ జమ్మూ ప్రాంతంలో ఉగ్ర ఘటన జరిగిది. ఇది కశ్మీర్ లో భయాందోళన రేకెత్తించింది.

చొరబడింది నలుగురు.. పది నిమిషాల్లో మారణ కాండ

జమ్ములోని రాజౌరీలో జరిగిన ఈ ఘటనలో పాల్గొన్నది నలుగురు ఉగ్రవాదులు. కేవలం 10 నిమిషాల్లోనే కాల్పులు సాగించి పారిపోయారు. మొదట వారు అప్పర్ దాంగ్రి ప్రాంతంలో ఓ ఇంటిపై దాడి చేసి.. ఆ తరువాత మరో ఇంటిలోకి దూరి కాల్పులు జరిపారు. అక్కడి నుంచి ఇలా నాలుగు ఇళ్లపై దాడులు చేశారు. ఈ దాడిలో 10 మందికి బుల్లెట్ గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో నలుగురు మరణించారు. మరణించిన వ్యక్తులను సతీష్ కుమార్ (45) దీపక్ కుమార్ (23) ప్రేమ్ లాల్ (57) శిఖపాల్ (32)గా గుర్తించారు. పవన్ కుమార్ (38) రోహిత్ పండిట్ (27) నరోజ్ బాలా (35) రిధమ్ శర్మ (17) పవన్ కుమార్ (32) గాయపడ్డారు.

రాజౌరీకి కి.మీ. దూరంలోనే..

రాజౌరీ పట్టణానికి కేవలం 7 కిలోమీటర్ల దూరంలో అప్పర్ దాంగ్రి గ్రామంలో ముప్పురులను పట్టుకునేందుకు ఆర్మీ సీఆర్పీఎఫ్ పోలీసులు పెద్ద ఎత్తున సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ దాడికి నిరసనగా పెద్ద ఎత్తున స్థానికులు నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. వ్యాపార సంఘాలతో కలిసి ప్రజలు నిరసన తెలుపుతున్నారు.

పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదులను సమర్థంగా ఎదుర్కోవడం లేదని ఆరోపిస్తూ.. లెఫ్టినెంట్ గవర్నర్ భద్రతా సంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జమ్ము కాశ్మీర్ బిజెపి అధ్యక్షుడు రవీందర్ రైనా ఈ సంఘటనను ఖండించారు. ఇది పాకిస్తాన్ ఉగ్రవాదుల "పూర్తి పిరికిపంద చర్య" అని అభివర్ణించారు. ఉగ్రవాదులను ఉగ్రవాద మద్దతుదారులను తుడిచిపెడతామని ప్రతిజ్ఞ చేశారు.

అంతరిక్ష శాస్త్ర పరిశోధకులు సతీష్ ధావన్ వర్ధంతి (జనవరి 3)

సతీష్ ధావన్ భారతీయ ఏరోస్పేస్ ఇంజనీరు. ఆయన్ను భారత ఎక్స్‌పెరిమెంటల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ కు పితామహుడిగా పరిగణిస్తారు. 1920 సెప్టెంబర్ 25 న శ్రీనగర్లో జన్మించిన ధావన్, భారత్ లోను, అమెరికా లోనూ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసాడు. టర్బులెన్స్, బౌండరీ లేయర్స్ రంగాల్లో ఆయన్ను అత్యున్నత స్థాయి పరిశోధకుల్లో ఒకరిగా పరిగణిస్తారు. ఈ రంగాల్లో ఆయన శక్తి సామర్థ్యాలు భారత స్వదేశీ అంతరిక్ష కార్యక్రమ అభివృద్ధికి దోహదపడింది. 1972 లో ఎమ్.జి.కె. మీనన్ తరువాత, ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు.

ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న లాహోరు లోని యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్ నుండి బాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ, మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ, ఇంగ్లీషు సాహిత్యంలో ఎమ్.ఏ డిగ్రీ పొందాడు. 1947 లో మిన్నియాపోలిస్ లోని యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగులో ఎమ్.ఎస్., కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగులో డిగ్రీ, ఆ తరువాత 1951 లో డా. హాన్స్ డబ్ల్యు లేప్‌మ్యాన్ మార్గదర్శకుడిగా గణితం, ఏరోస్పేస్ ఇంజనీరింగులో డబల్ పి.హెచ్.డి పొందాడు.

డా. ధావన్ స్పేస్ కమిషను ఛైర్మనుగా, ఇస్రో ఛైర్మనుగా భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖలో సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించాడు. బాధ్యతలు తీసుకోగానే అణుశక్తి కమిషనులో ఉన్న బ్రహ్మ ప్రకాష్‌ను తిరువనంతపురంలో ఉన్న విక్రం సారాభాయ్ అంతరిక్ష కేంద్రానికి ఛైర్మనుగా నియమించాడు. ఇస్రో శిక్షుగతిన ఎదగడానికి ఈ చర్య ఎంతో తోడ్పడింది. ఆ తరువాత భారత తొలి ఉపగ్రహ వాహక నౌక ఎస్ఎల్‌వి అభివృద్ధి కార్యక్రమానికి అబ్దుల్ కలాంను నాయకుడిగా నియమించాడు.

1975 లో ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ నాయకత్వంలో ఎస్ఎల్‌వి అభివృద్ధి జరుగుతోంది. దాని మొదటి ప్రయోగం విఫలమైంది. వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ఆనాటి పత్రికా సమావేశంలో పాల్గొని వైఫల్యాన్ని స్వీకరించాడు. రెండవ ప్రయోగం విజయవంతమైనపుడు ఆనాటి పత్రికా సమావేశాన్ని అబ్దుల్ కలాం చేత చేయించాడు.

1951 లో ధావన్ భారత్ శాస్త్ర విజ్ఞాన సంస్థలో ఉపాధ్యాయుడిగా చేరాడు. 1962 దాని డైరెక్టరుగా నియమితుడయ్యాడు. తాను ఇస్రో ఛైర్మనుగా ఉన్నప్పటికీ, బౌండరీ లేయర్ పరిశోధనలో తన శక్తియుక్తులు వినియోగించాడు. ఆయన చేసిన పరిశోధనలను హెర్మన్ ష్లిక్టింగ్, తాను రాసిన బౌండరీ లేయర్ థియరీ పుస్తకంలో వివరించాడు. ధావన్ ఐఐఎస్సి లో భారతదేశపు మొట్టమొదటి సూపర్‌సోనిక్ విండ్ టన్నెల్‌ను నిర్మించాడు.

ధావన్ గ్రామీణ విద్యలోను, రిమోట్ సెన్సింగు, ఉపగ్రహ సమాచారాల లోను పరిశోధనలు చేసాడు. వాటి ఫలితంగానే ఇన్‌శాట్, ఐఆర్ఎస్, పిఎస్ఎల్‌వి లు రూపొందాయి. వీరు 2002 జనవరి 3 న మరణించారు.

2002 లో ధావన్ మరణించాక, నెల్లూరు జిల్లా శ్రీహరికోట లోని అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి ఆయన పేరుతో సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంగా పేరు పెట్టారు. లూడియానా లోని ప్రభుత్వ కళాశాలను ఆయన పేరిట మార్చారు.

వీరు పద్మ విభూషణ్ పురస్కారాన్ని 1981 లో, పద్మ భూషణ్ ని 1971 లో అందుకున్నారు.

ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం, 1999 లో పొందారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108

మళ్లీ కొత్త వేషాలతో భంగి అనంతయ్య

అమరావతి: భంగి అనంతయ్య గురించి రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియనివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. టీడీపీ నాయకుడిగా కర్నూలు నగర మేయర్ గా గతంలో ఆయన పనిచేశారు. ఆ సమయంలో రకరకాల విచిత్ర వేషధారణలతో ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. టీడీపీకి మద్దతుగా.. అలాగే ఆ పార్టీ నిర్వహించే నిరసన కార్యక్రమాల్లోనూ మహిళగా కుష్టువాదిగా కార్మికుడిగా రిక్షా కార్మికుడిగా బిక్షగాడిగా పగటి వేషగాడిగా ఇలా అనేక రూపాల్లో బంగి అనంతయ్య కనిపిస్తూ ఉండేవారు. తద్వారా నిత్యం మీడియాలో కనిపిస్తుండేవారు.అయితే ఆ తర్వాత నుంచి అంటే గత ఐదేళ్లుగా ఆయన రాజకీయంగా చాలా సైలెంట్ అయ్యారు. ఆయన గురించి ప్రజలు కూడా నిదానంగా మర్చిపోయారు. మళ్లీ ఇంతలో ఇప్పుడు ఆయన తాజాగా ప్రజల ముందు ప్రత్యక్షమయ్యారు.తాజాగా కర్నూలు నగరంలో జనవరి 1న జరిగిన ఓ కార్యక్రమంలో అనంతయ్య వింత వేషధారణతో వార్తల్లో నిలిచారు. అయితే అది నిరసన ర్యాలీ కాదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతుగా పాదయాత్ర చేశారు.జగన్ ప్రభుత్వం జనవరి 1 నుంచి పింఛను రూ.2500 నుంచి రూ.2750కి పెంచిన సందర్భంగా అనంతయ్య పాదయాత్ర చేపట్టారు.అనంతయ్య మహిళా వేషధారణతో చిర కట్టుకుని జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాన్ని తలపై పెట్టుకుని కర్నూలు కలెక్టరేట్ వద్ద పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కర్నూలు మాజీ మేయర్ బంగి అనంతయ్య మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజలు జీవితాంతం కృతజ్ఞతలు తెలుపుతారన్నారు.కాగా టీడీపీ హయాంలో కూడా అనంతయ్య 2018లో ఇదే తరహా ర్యాలీలో పాల్గొన్నారు. ద్వాక్రా స్వయం సహాయక సంఘాల రుణమాఫీ రూ.42000 కోట్ల రుణమాఫీ పంటి మహిళా ఆధారిత పథకాలను అమలు చేసిన నాటి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడును కొనియాడుతూ కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట పాటలకు నృత్యాలు చేస్తూ మహిళా వేషధారణలో అప్పట్లో కనిపించారు.ఇలా టీడీపీకి గట్టి మద్దతుదారుగా ఉన్న బంగి అనంతయ్యకు 2014కు ముందు చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ టిక్కెట్టు నిరాకరించడంతో టీడీపీకి రాజినామా చేసి కాంగ్రెస్లో చేరారు.అయితే ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడంతో మళ్లీ టీడీపీలోకి వచ్చారు. 2019లో ఆయన వైఎస్సార్సీపీలో చేరారు. అయినా ఆయనకు ఎలాంటి పదవి దక్కలేదు. సమైక్య ఆంధ్ర ఉద్యమం ధరల పెరుగుదల ప్రత్యేక హోదా కోసం జరిగిన ఉద్యమం వంటి అనేక ఆందోళనల్లో ఆయన పాల్గొన్నారు. అయినా రాజకీయంగా ఆయనకు ఎలాంటి గుర్తింపు రాలేదు.

రుషికొండ వెంకన్నను దర్శించుకున్న స్వామీజీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ముక్కోటి ఏకాదశి సందర్భంగా విశాఖ సాగర తీరంలో రుషికొండ పద్ద కొలువు దీరిన వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. వైకుంఠ ద్వారానికి పూజలు చేసి ఆలయంలోకి ప్రవేశించారు. టీటీడీ అధికారులు స్వాత్మానందేంద్ర స్వామికి తొలి దర్శనం కల్పించారు. పండితులు, అధికారులు స్వామీజికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర స్వామి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి విశిష్టతను వివరించారు.

పిఠాపురంలో కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి పూజలు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యబామ సమేత వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం అర్చకులు విజయ జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారిని విశేష పుష్పాలతో ప్రత్యేక అలంకరణ గావించి భక్తుల సహకారంతో స్వామివారికి పూలంగి సేవ నిర్వహించి సహస్రనామార్చన అమ్మ వార్లకు కుంకుమార్చన జరిపించారు అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించారు అనంతరం అర్చకులు మీడియాతో మాట్లాడుతూ ధనుర్మాస వేడుకలు సందర్భంగా ఈనెల 9వ తారీకు ఆలయంలో లక్ష తులసి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు కనుమ పండుగ రోజు స్వామివారికి గరుడ వాహనంపై గ్రామోత్సవం తో కార్యక్రమాలు ముగుస్తాయని అర్చకులు విజ్ఞప్తి చేశారు.

ప్రముఖ గాయనితో ఎమ్మెల్యే జోగారావు ముచ్చట్లు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ గాయని మనో (నాగురిబాబు)ఎమ్మెల్యే అలజంగి జోగారావు ని గుర్తు పట్టి బాగున్నారా అని ఆప్యాయంగా పలకరించిన ప్రముఖ భారతీయ నేపథ్య గాయకుడు, వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్ , నటుడు, నిర్మాత, టెలివిజన్ యాంకర్ మరియు స్వరకర్త మనో (నాగూర్ బాబు) పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నిన్న సాయంత్రం తిరుపతి వెళ్లే సమయంలో విశాఖపట్నం విమానాశ్రయంలో అనుకోకుండా ప్రముఖ గాయకుడు మనో (నాగూర్ బాబు) కి ఎదురు అవగా వెంటనే చూసి గుర్తు పట్టిన ఆయన సార్ నమస్కారం, మీలాంటి గొప్ప వ్యక్తులను చూడటం చాలా సంతోషంగా వుంది, మీ గురించి చాలా గొప్పగా విన్నాను, మీరు ఎప్పుడైనా చేన్నై వచ్చినప్పుడు తప్పకుండా మా ఇంటికి భోజనానికి రావాలి సార్ అని ఎమ్మెల్యే ని ఆహ్వానించగా చాలా సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే తప్పకుండా వస్తాను అని తెలుపుతూ కాసేపు ఇరువురు సరదాగా ముచ్చటించారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రణాళిక శాఖ ఉద్యోగుల సహాయం

విజయనగరం: జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందజేసే నిమిత్తం తమ వంతు సాయం చేసేందుకు జిల్లా ప్రణాళిక విభాగం అధికారులు, ఉద్యోగులు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు అవసరమైన పౌష్టికాహారం అందించే నిమిత్తం ప్రణాళిక శాఖలోని ఉప గణాంక అధికారులు, సహాయ గణాంక అధికారులు, కార్యాలయంలో పనిచేసే అధికారులంతా కలసి రూ.25 వేలు క్షయ వ్యాధిగ్రస్తుల సహాయం కోసం సమకూర్చారు. ఈ మొత్తాన్ని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ సూర్యకుమారి గారికి నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారం అందజేశారు. ఈ మొత్తాన్ని అందజేసిన ముఖ్య ప్రణాళిక అధికారి, వారి కార్యాలయ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రణాళిక శాఖ ఉద్యోగులు ఇతర శాఖల సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

2022 లో గణనీయంగా పెరిగిన జీఎస్టీ వసూళ్లు

న్యూఢిల్లీ: గతేడాది 2022 చివరి నెల డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు గణనీయంగా వృద్ధి చెందాయి. క్రితంఏడాది ఇదే నెలతో పోల్చితే 15 శాతం పెరుగుదలతో రూ.1.49 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక నవంబర్ 2022 వసూళ్లు రూ.1.46 లక్షల కోట్లతో పోల్చితే 11 శాతం మేర పెరుగుదల నమోదయ్యింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదివారం గణాంకాలు విడుదల చేసింది. కాగా 2022లో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. ఏప్రిల్‌లో రికార్డ్ స్థాయిలో నమూరు రూ.1.68 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఇప్పటివరకు ఇదే అత్యధికం కాగా.. అక్టోబర్‌లో రెండవ అత్యధికం రూ.1.52 లక్షల కోట్లుగా నమోదయ్యింది. డిసెంబర్ జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.26,711 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ.33,357 కోట్లు, ఐజీఎస్టీ రూ.78,434 కోట్లుగా ఉందని వెల్లడించింది. ఇక ఐజీఎస్టీ నుంచి సీజీఎస్టీకి రూ.36,669 కోట్లు, ఎస్‌జీఎస్టీకి రూ.31,094 కోట్లు చొప్పున కేంద్ర ప్రభుత్వం సెటిల్ చేసినట్టు ఆర్థికశాఖ పేర్కొంది.

విదేశీయులకు షాక్ ఇచ్చిన కెనడా.. ఇక ఆ పని చేయడం కష్టమే..!

కెనడాలో ఉండే విదేశీయులకు ఆ దేశ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తమ దేశంలో విదేశీయులు నివాస స్థలాలు కొనుగోలు చేయకుండా రెండేళ్లపాటు నిషేధం విధించింది. ఈ నిబంధన జనవరి 1, 2023 నుంచి అమల్లోకి వచ్చింది. కెనడాలో స్థానికులకు ఇళ్లు దొరగడంలేదు. దీంతో విదేశీయులు ఇళ్లు కొనకుండా ఉండేందుకు రెండేళ్ల పాటు నిషేధం విధించారు.

గృహాలకు మాత్రమే ఈ నిషేధం కేవలం గృహాలకు మాత్రమే వస్తుందని తెలిపింది. వేసవి కాటేజిల వంటి వినోద ఆస్తులకు ఈ నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. 2021 ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ఈ తాత్కాలిక రెండేళ్ల నిషేధాన్ని ప్రతిపాదించారు. కెనడియన్లకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగినప్పుడు ట్రూడో ఈ హామీ ఇచ్చారు.

రియాల్ ఎస్టేట్ "కెనడాలో రియాల్ ఎస్టేట్, గృహాల నిర్మాణం, అమ్మకం సంపన్నుల సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులకు లాభాదాయకంగా ఉంది" అని లిబరల్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించింది. కెనడియన్లకు ఇళ్లు దొరకాలంటే తాత్కాలిక నిషేధం విధిస్తామని హామీ ఇచ్చింది. 2021 ఎన్నికల విజయం తర్వాత ఆ పార్టీ నుంచి ప్రధానిగా ఎన్నికైన ట్రూడో విదేశీయులు ఇల్లు కొనడాన్ని నిషేధించారు.

బ్యాంక్ ఆఫ్ కెనడా కెనాడలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు బ్యాంక్ ఆఫ్ కెనడా వడ్డీ రేట్లను పెంచింది. దీంతో అక్కడ రియల్ ఎస్టేట్ బిసినెస్ కాస్త తగ్గింది. కెనడియన్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రకారం, సగటు ఇంటి ధరలు 2022 ప్రారంభంలో Caఅవి800,000 (US$590,000) కంటే ఎక్కువ గరిష్ట స్థాయి నుంచి గత నెలలో కేవలం Caఅవి630,000 (US$465,000)కి పడిపోయాయి.

19 మిలియన్ హౌసింగ్ యూనిట్లు జాతీయ గణాంక ఏజెన్సీ ప్రకారం కెనడాలో గృహ యాజమాన్యంలో ఐదు శాతం కంటే తక్కువ ఉన్న విదేశీ కొనుగోలుదారులపై నిషేధం విధించడం వల్ల గృహాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. కెనడా మార్టిగేజ్ అండ్ హౌసింగ్ కార్పొరేషన్, నేషనల్ హౌసింగ్ ఏజెన్సీ జూన్ నివేదికలో 2030 నాటికి దాదాపు 19 మిలియన్ హౌసింగ్ యూనిట్లు అవసరమవుతాయని పేర్కొంది.

జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ల ఖాళీలు భర్తీ చేయండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను, టెక్నికల్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు రెడ్డి కరుణ, వంగల దాలినాయుడు, నెయ్యిగాపుల సురేష్, మానేపల్లి ప్రవీణ్, సిరిపురపు గౌరీ శంకర్ తదితరులు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలోని పెద్దదిక్కుగా ఉన్న ఆసుపత్రిలో కీలకమైన వైద్యాధికారులు, టెక్నికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండటంతో రోగులు సరైన వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నెలకు 400 వరకు డెలివరీలు అవుతున్న ఆసుపత్రిలో ఇద్దరు గైనకాలజిస్టులు ఉండటం తో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఒక ప్రసవానికి 40 వేల నుండి 50 వేల రూపాయల వరకు ఖర్చవుతుందని పేదలు ఆ మొత్తాన్ని భరించే పరిస్థితిలో లేరన్నారు. అధికంగా గిరిజన మహిళే ఉంటున్నారన్నారు. వీరితోపాటు బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద మహిళలు వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరితోపాటు కీలకమైన రేడియాలజి, ఎనస్థీయా, పాతాలజి, జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజిషియన్, బ్లడ్ బ్యాంక్ డాక్టర్ తో పాటు ఆర్థోసిఆర్ టెక్నీషియన్స్, ఏఎన్ఎం అక్సిజన్ ప్లాంటు టెక్నీషియన్స్, రేడియాలజి టెక్నీషియన్స్ డిఆర్ఎం తదితరులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఉన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ఆసుపత్రికి వెళ్లే రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే ఇక్కడ వైద్యులు లేకపోవడం ఎసీయూ సిబ్బందులు లేకపోవడంతో విజయనగరం విశాఖపట్నం రిఫరల్ అధికంగా ఉంటున్నాయని, గిరిజనులు, పేదలు, ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు భయంతో సొంత గ్రామాలకు వెళ్తున్నారన్నారు. తక్షణమే ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్లు సిబ్బందిని నియమించాలన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ దీనిపై జిల్లా కలెక్టర్ తో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చంద్రబాబు సభలో ముగ్గురు మృతి చెందిన ఘటనలో ఏ1 అరెస్ట్..!!

గుంటూరు: తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గుంటూరులో నిర్వహించిన సభలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఉయ్యూరు శ్రీనివాస్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఏలూరులో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గుంటూరు సదాశివ నగర్ వికాస్ హాస్టల్ గ్రౌండ్స్ లో ఆదివారం రాత్రి ఎన్టీఆర్ జనతా వస్త్రాలు, చంద్రన్న కానుకల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది ఆయనే.

ఈ చంద్రన్న కానుకల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ సహకారంతో చేపట్టిన ఉయ్యూరు ఫౌండేషన్ కు ఉయ్యూరు శ్రీనివాస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఏర్పాట్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ఎంత మంది వస్తారనేది ముందే తెలిసినప్పటికీ- దానికి అనుగుణంగా సభను నిర్వహించడంలో విఫలం అయ్యారనే కారణంతో గుంటూరు నల్లపాడు పోలీసులు ఉయ్యూరు శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు.

తొక్కిసలాట అనంతరం ఉయ్యూరు శ్రీనివాస్ అజ్ఞాతంలోకి వెళ్లిన విషయం తెలిసిందే. ఆయన మొబైల్ స్విచ్ ఆఫ్ అయింది. ఎక్కడ ఉన్నది తెలియరాలేదు. దీనితో ఆయన కోసం గుంటూరు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అన్ని చోట్లా గాలింపు చర్యలను మొదలు పెట్టారు. మొబైల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ఆయన గురించి ఆరా తీశారు పోలీసులు. ఏలూరులో ఉయ్యూరు శ్రీనివాస్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్టు గుర్తించారు. కొద్దిసేపటి కిందటే అదుపులోకి తీసుకున్నారు.

చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కు అత్యంత సన్నిహితుడిగా ఉయ్యూరు శ్రీనివాస్ కు పేరుంది. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కార్యనిర్వాహక సభ్యుడిగా పని చేశారాయన. తన సొంత ఖర్చులతో అన్న క్యాంటీన్లను నెలకొల్పారు. ఈజాగా ఎన్టీఆర్ జనతా వస్త్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ కోసం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు పెట్టారు.

అనంత సామర్థ్య సంపన్నుడు పేరి శ్రీనివాస రావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అనంత సామర్థ్య సంపన్నుడిగా ఆచార్య పేరి శ్రీనివాస రావు నిలుస్తున్నారని ఏయూ వీసీ ఆచార్య ఏ.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఆచార్య పేరి శ్రీనివాస రావు ఉద్యోగ విరమణ సత్కార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా ఆచార్య పేరి శ్రీనివాస రావుతో తన కున్న అనుబంధాన్ని, స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. నిరంతరం విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి, సహాయం చేయడానికి పేరి శ్రీనివాస రావు ముందుండేవారని అన్నారు. క్రమశిక్షణకు ఆయన నిదర్శనమని, దాని వెనుక విద్యార్థుల ప్రగతిని కోరుకునే సున్నిత మనస్సు ఉంటుందనే విషయం మాకు తెలుసన్నారు. తనను వెన్నుతట్టి ప్రోత్సహించి, నా అభ్యున్నతిని నిరంతరం కాంక్షించే మంచి మిత్రుడిగా ఆయన నిలుస్తారన్నారు.

ఏయూ ఇంజనీరింగ్ కాశాల అభివృద్ధికి ఆయన విశేష కృషిచేసారన్నారు. విభాగాధిపతిగా, ప్లేస్‌మెంట్ అధికారిగా తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను నిర్వర్తిస్తూ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తిగా పేరి శ్రీనివాస రావు సుపరిచితులన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, ఆచార్య కె.వెంకట రావు, ఆచార్య కుంజం నాగేశ్వర రావు, విజయానంద రావు, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పేరి శ్రీనివాస రావు దంపతులను సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

మన యువత, మన భవిత అనే నినాదంతో జనసైనికులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టి అధ్యక్షుడు కొణిదల పవనకల్యాణ్ యువతని చైతన్య పరిచేందుకు "మన యువత మన భవిత " అనే నినాదం తో యువ శక్తి అనే కార్యక్రమం ను జనవరి 12 న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించిన పోస్టర్ పార్వతీపురం నియోజకవర్గం పెద బొండపల్లి,చిన బొండపల్లి,యం ఆర్ నగరం గ్రామంలో జనసేన పార్టి మండల అధ్యక్షురాలు ఆగురు మణి గారి అధ్వర్యంలో మరియు పార్వతీపురం జనసేన పార్టినాయుకులు,వీరమహిళలు,జనసైనికులు,వెంకం పేట,చిన బొండపల్లి,పెద బొండపల్లి, Mr నగరం యువత, రైతులు, ఆ గ్రామ ప్రజలు సమక్షంలో యువశక్తి పోస్టర్ విడుదల చెయడం జరిగింది ఆటో స్టేకర్ ఆటోలుకి అంట్టిచడం జరిగింది .ఈ కార్యక్రమం లొ జనసేన పార్టి నాయకులు బొనెల గోవిందమ్మ , రాజానబాలు,భాతా విశ్వేశ్వరావు,గుంట్రేడ్డి గౌరీశంకర్,చిట్టు గణేశ్, ,పైలా రాజు, ప్రదీప్, అశోక్,కర్రి మణి,పురుషోత్తం,చిన్నరావు, బలరాం, దుర్గ, తేజ, సంతు, కేశవ,సాయి , తిరుపతి, మరియు ఆ గ్రామ జనసైనికులు పాల్గొవడం జరిగింది.

కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు చేసి, పేదలకు భూములను పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి నూరయ్య డిమాండ్ చేసారు,రాష్ట్ర వ్యాపార సంఘం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ధర్నా కార్యక్రమంలో భాగంగా.పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో మీడియాతో మాట్లాడుతూ, భూమి లేని దళిత గిరిజన, వెనకబడిన తరగతుల వారే వ్యవసాయ కార్మికులగా 57శాతం జీవనం సాగిస్తున్నరు,కమ్యూనిస్టుల పోరాటఫలితంగా భూ సంస్కరణలు, ఆటవీచట్టాలు వచ్చినా పాలకులలో చిత్తశుద్ధి లేకపోవడంతో పేదలకు అందవలిసిన భూములు గాని,జిల్లా, చట్టాలు అమలు కావడంలేదు, పేదల కళ్లముందే తమకు దక్కవలిసిన భూములు అన్యాక్రాంతం అవతాయని పేదలు బావించడం జరుగుతుంది. ఉద్యమాలతో, ప్రాణత్యాగాలతో సాధించుకున్న భూ చట్టాలను పాలకులు బుట్టదాఖలు అవుతున్నాయి, 9/77అసైన్ చట్టం లో సెక్షన్ 3ను సవరిస్తూ చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వం సవరణ్లాలలో చేర్చి భూ పంపిణీ చేపట్టాలి, దీర్ఘకాలంగా పేదలు సాగుచేసుకుంటున్న, నివాశమంటున్న ప్రభుత్వ భూములకు అన్ని హక్కులుతో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు,, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు,పైడిశెట్టి, బీ. మోహన్ రాజేష్, సీతారాం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఉద్యోగులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆదివారం నుండి నూతన సంవత్సరం 2023 ప్రారంభం కావడంతో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, టీచర్లు, క్రింది స్థాయి ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ సాదరంగా వారి నుండి శుభాకాంక్షలు స్వీకరించారు. వచ్చినవారు ఉత్సాహంగా కలెక్టర్ తోకలసి ఫోటోలు తీయించుకున్నారు. అధికారులు ఉద్యోగులు జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని, డీఆర్ఓ పి. వెంకటరమణ లను కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ కార్యక్రమం సాగింది.

నేడు విజయనగరం రానున్న బొత్స

విజయనగరం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి ఆ రోజు ఉదయం 7 గంటలకు తన నివాసానికి చేరుకుంటారు. ఉదయం 11-00 గంటలకు గంట్యాడ మండలం కొటారుబిల్లి జంక్షన్ వద్ద పెంచిన పింఛన్లు అందజేసే నిమిత్తం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4-00 గంటలకు కలెక్టరేట్ వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణలో పాల్గొంటారు. 4-30 గంటలకు విశాఖపట్నం బయలుదేరి వెళ్లనున్నారు.

ఉల్లిపాయతో.. డయాబెటిస్‌కు చెక్ పెట్టొచ్చు..!

లైఫ్‌స్టైల్ మార్పులు, పని ఒత్తిడి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం ఇతరత్రా కారణాల వల్ల ఈ రోజుల్లో డయాబెటిస్‌తో బాధపడేవారు ఎక్కువ అవుతున్నారు. మన దేశంలో డయాబెటిస్ పేషెంట్స్ సంఖ్య అంతకంతకూ పెరుగుతోందని ఐసీఎంఆర్ అధ్యయనం తెలిపింది. ప్రస్తుతం 7.40 కోట్ల మంది షుగర్ బాధితులు ఉండగా మరో 8 కోట్ల మంది ప్రీడయాబెటిక్ దశలో ఉన్నట్లు స్పష్టం చేసింది. ఒక సారి షుగర్ వ్యాధి వస్తే.. దాన్ని కంట్రోల్ చేసుకోవడం తప్ప, పూర్తిగా తగ్గించుకోలేం. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోకపోతే.. తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలంగా రక్తంలో గ్లూకోజ్ నియంత్రణలో లేకపోతే కంటి సమస్యలు, కిడ్నీ సమస్యలు, నాడులు దెబ్బతినటం, గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మంచి ఆహార శైలి పాటించాలి, రోజూ వ్యాయామం చేయాలి, మందులు తప్పనిసరిగా వేసుకోవాలి, చక్కెర శాతాన్ని తరచుగా పరీక్షించుకోవాలి. మనం రోజూ కూరలలో వాడే ఉల్లిపాయ షుగర్ పేషెంట్స్‌కు సూపర్ ఫుడ్ అని చెబుతున్నారు.

రోజూ ఉల్లిపాయ తింటే రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుందని అమెరికాలోని కాలిఫోర్నియాలో శాన్ డియాగాలోని వెల్లడైంది. టైప్ 2 డయాబెటిస్ రోగులకు ఇచ్చే యాంటీ డయాబెటిక్ డ్రగ్ మెట్‌ఫార్మిన్‌తో పాటు ఉల్లిపాయ కూడా తీసుకుంటే షుగర్ లెవల్స్ 50శాతం వరకు తగ్గే అవకాశం మెరుగ్గా ఉందని తేలింది. ఉల్లిపాయ తింటే.. టైప్-1, టైప్-2 డయాబెటిస్‌లో రక్తంలో చక్కెర స్థాయులు తగ్గాయి. ఉల్లిపాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది నెమ్మదిగా జీర్ణమయ్యి.. రక్తంలోకి చక్కెర నెమ్మదిగా విడుదల అవుతుంది.

ఎలా తీసుకోవాలి..? షుగర్ పేషెంట్స్ ఉల్లిపాయను ఎలా తీసుకున్నా మంచిదే అని ఫ్యాట్ టూ స్లిమ్ డైటెక్టర్, న్యూట్రిషనిస్ట్, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ అన్నారు. ఉల్లిపాయను కూరల్లో, సూప్‌లో, సలాడ్‌లో, శాండ్‌విచ్‌లలో వేసుకుని ఎంజాయ్ చేయవచ్చని చెప్పారు.

ఉల్లిపాయ వాటర్.. డయాబెటిక్స్ ఉల్లిపాయ వాటర్ తాగితే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుందని శిఖా అగర్వాల్ చెప్పారు. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇది డిటాక్స్ డ్రింక్‌లా సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం ఈ డ్రింక్ తాగితే.. ఆరోగ్యానికి మంచిది.

ఎలా తయారు చేసుకోవాలి.. ఉల్లిపాయ వాటర్‌ను తయారు చేయడానికి.. రెండు ఉల్లిపాయలు, 1 కప్పు నీళ్లు, 1 స్పూన్ నిమ్మరసం, 1 చిటికెడు రాక్ సాల్ట్ తీసుకోండి. ఇవన్నీ బ్లెండర్‌లో వేసి.. గ్రైండ్ చేయండి. ఆ తర్వాత డింకను ఎంజాయ్ చేయవచ్చు. ఈ డ్రింక్‌ను ఫిల్టర్ చేయవద్దు. దానిలోని ఫైబర్ కూడా మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

ఇది గుర్తుపెట్టుకోండి.. ఉల్లిపాయ ఘాటును తగ్గించడానికి, ఉప్పు హెల్ప్ చేస్తుంది. మీకు వద్దనుకుంటే.. ఉప్పు స్కిప్ చేసి కొద్దిగా తేనె యాడ్ చేయండి. ఈ డ్రింక్ షుగర్‌ను కంట్రోల్ చేయడంతోపాటు, ఇమ్యూనిటీని పెంచుతుంది. కానీ, ఈ డ్రింక్‌ను ఎక్కువగా తాగొద్దు.

ఈ ఆహారం తీసుకుంటే.. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది..!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 72,300 మంది గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌ను కడుపు క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. మన దేశంలో.. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా.. దక్షిణాది రాష్ట్రాలలో, ఈశాన్య రాష్ట్రాలలో ఎక్కువగా ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువకాలం నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, కూరగాయలు, ఫాస్ట్‌ఫుడ్ తినడం వల్ల గ్యాస్ట్రిక్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా.. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుంది. స్మోకింగ్, ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కూడా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది.

జీవనశైలి మార్పులు, , హెలికోబాక్టర్ పైలోరీ ఇన్ఫెక్షన్, ప్రత్యేకించి కొన్ని జన్యురూపాల (vacAs1, vacAm1, మరియు cagA-పాజిటివ్) కారణంగానూ.. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.

మహిళలుకు ముప్పు తక్కువ.. పురుషుల కంటే స్త్రీలకు గ్యాస్ట్రిక్ క్యాన్సర్ ముప్పు తక్కువగా ఉంటుందని డాక్టర్ సుహాస్ అగ్రి అన్నారు. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ నిర్ధారణకు వైద్యులు CT స్కాన్, రక్త పరీక్ష, GI ఎండోస్కోపీ, బయాప్సీని సూచిస్తారు. క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించి.. చికిత్స తీసుకుంటే త్వరగా నయం అవుతుందని అన్నారు.

లక్షణాలు.. ఆకలి లేకపోవడం, ఆహారం మింగడంలో ఇబ్బంది, కడుపునొప్పి, కడుపులో మంట, అజీర్ణం, బరువు తగ్గడం, రక్తపు వాంతులు, తిన్న తర్వాత కడుపు ఉబ్బినట్లు అనిపించడం, తక్కువ తిన్నా కడుపు నిండడం వంటివి గ్యాస్ట్రిక్ క్యాన్సర్ లక్షణాలు.

గ్యాస్ట్రిక్ క్యాన్సర్ ముప్పును ఇలా తగ్గించుకోండి.. కొన్ని ఆహార పదార్థాలు తీసుకుంటే.. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని డాక్టర్ సుహాస్ అగ్రి అన్నారు. కొన్ని పండ్లు, కూరగాయలు తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే.. గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌ను నివారించవచ్చని అన్నారు.

ఈ ఆహారం తీసుకోండి.. గ్యాస్ట్రిక్ క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవడానికి మీ డైట్‌లో కెరోటినాయిడ్లు అధికంగా ఉండే బొప్పాయి, గుమ్మడికాయ, మొక్కజొన్న, గుడ్డు పచ్చసొన, పాలకూర ఎక్కువగా తీసుకోవాలని డాక్టర్ అన్నారు. విటమిన్ సీ అధికంగా ఉండే.. కమల, మిరియాలు, స్ట్రాబెర్రీలు, బ్రోకలీ, బంగారాదుంపలు, క్యాప్సికమ్, టమోటాలు, మామిడి పండ్లు ఎక్కువగా తిండి.. ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు.

విటమిన్ సీ.. విటమిన్ సీ యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది. విటమిన్ సీ క్యాన్సర్ కణాలకు హాని కలిగించే ప్రాక్సిడెంట్ ఎఫెక్ట్‌ను ఉత్పత్తి చేస్తాయి. విటమిన్ సీ, కెరోటినాయిడ్స్ వంటి పోషకాలు.. కడుపు క్యాన్సర్‌ను నివారించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. విటమిన్ సీ, కెరోటినాయిడ్లు యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గిస్తాయి, వాటిని నాశనం చేస్తాయి.

పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి.. పండ్లు, కూరగాయలు తీసుకోవడం ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ క్యాన్సర్ ముప్పు.. 30, 40 శాతం తగ్గుతుంది. సిట్రస్ డైట్ తక్కువగా తీసుకునేవారికి గ్యాస్ట్రిక్ కార్సినోమాతో వచ్చే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. . గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌కు H. పైలోరీతో ఇన్ఫెక్షన్ ప్రధాన కారణం. హెచ్‌పైలోరీ ఇన్‌ఫెక్షన్‌ను జఠ ఎండోస్కోపీ ద్వారా గుర్తించవచ్చు.

ఈ జ్యూస్ తాగితే రక్తం పెరుగుతుందట..

సాధారణంగా, విటమిన్ బి 12, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపం వల్ల వ్యక్తుల్లో రక్తహీనత ఏర్పడుతుంది. పెర్నిషియస్ అనీమియా, ఎండోక్రైన్ డిజార్డర్స్ కూడా రక్తహీనతకు దారితీసే కారకాలు. ఆయుర్వేదం ప్రకారం, శరీరంలో అసహజమైన దిశలో ప్రవహించే వికృత పిత్త దోషం వల్ల పోషకాహార లోపాలు ఏర్పడతాయి.

రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు ఆహారంలో ఇనుము, విటమిన్ బి 12 ఎక్కువగా ఉండే ఆహారాన్ని యాడ్ చేయడం, చిప్స్, ఊరగాయలు, పులియబెట్టిన ఆహారాలు, చేపలు, మొదలైన పులుపు, కారం, ఉప్పగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండడం తప్పనిసరి. దానిమ్మ జామకాయ, నారింజ, ఆప్రికాట్లు, యాపిల్స్, బచ్చలికూర, బీట్‌రూట్, టమాట్, క్యాబేజీ వంటి పండ్లు, కూరగాయలను క్రమం తప్పకుండా భోజనంలో చేర్చుకోవాలి. పప్పులు, మాంసాలు, మెంతులు, నువ్వులు, ధనియాల వంటి విత్తనాలు తీసుకుంటే మంచిది. ఎందుకంటే ఇందులో ఐరన్, ముఖ్య పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

తిప్పతీగ, లోధ్రా, మండూర, పునర్నవ వంటి ఆయుర్వేద మూలికలు కూడా రక్తహీనతను తగ్గిస్తాయి. ఉత్తమ ఫలితాల కోసం తర్వాత తీసుకోవాలని చెప్పారు.

దానిమ్మ, గూస్బెర్రీ, నారింజ, అత్తిపండ్లను, యాపిల్స్ వంటి పండ్లు, కూరగాయల రసం తీసుకోవాలి. బచ్చలికూర, బీట్‌రూట్, టమాటో, క్యాబేజీ వంటి పదార్థాలతో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచేందుకు సూక్తి తయారు చేయండి. మెంతులు, నువ్వులు, ధనియాలను కూడా రసంలో వేయొచ్చు. ఎందుకంటే, అవి ఇనుము, ముఖ్య పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి రక్తహీనత రోగులకు సాయపడతాయి. ప్రూనే జ్యూస్ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచే అద్భుత మొక్క ఆధారిత డ్రింక్. తిప్పతీగ కూడా రక్తహీనత సమస్యను దూరం చేస్తుందట.

సిట్రస్ జ్యూస్, విటమిన్ సి ఎక్కువగా ఉండే ఇతర ఆహారాన్ని అదే టైమ్‌లో ఐరన్ ఎక్కువగా తీసుకోవడం ద్వారా మీరు మీ శరీరంలో ఐరన్ గ్రహించే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఆరెంజ్ జ్యూస్, ఇతర సిట్రస్ డ్రింక్స్‌లో విటమిన్ సి ఉంటుంది. ఇది మీ శరీరంలోని ఐరన్ గ్రహించడాన్ని మెరుగుపరుస్తుంది. బ్రోకలీ విటమిన్ సికి మంచి మూలం.

శీతాకాలం మీ పిల్లలకు ఈ ఫుడ్ పెడితే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది..!

శీతాకాలం వ్యాధులు చుట్టుముడుతుంటాయి. జలుబు, దగ్గు, ఫ్లూ, ఆస్తమా, ఇన్ఫెక్షన్స్ వంటి సమస్యలు ఇబ్బందిపడేలా ఉంటాయి. పెద్ద వారితో పోలిస్తే.. పిల్లలకు ఇమ్యూనిటీ మరింత తక్కువగా ఉంటుంది. దీంతో, ఈ సీజన్ వారికి మరింత కష్టంగా ఉంటుంది. కరోనా వైరస్ ముప్పు పొంచి ఉంది కాబట్టి.. తల్లిదండ్రులు వారి రోగనిరోధక శక్తి పెంచే ఆహారం అందించాల్సి ఉంటుంది. పిల్లలను సంతోషంగా, ఆరోగ్యంగా ఉంచే.. బెస్ట్ ఆహార పదార్థాలు గురించి తెలుసుకోవాల

ఖర్జూరం.. ఖర్జూరం టిస్టల్‌లోనూ మధురంగా ఉంటాయి. అందుకే అందరూ దీన్ని ఎంతో ఇష్టపడతారు. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఖర్జూరంలో సెలీనియం, క్యాల్షియం, పొటాషియం, ఫాస్పరస్, కాపర్, మెగ్నీషియంతో సహా 15 మినరల్స్ ఉన్నాయి. దీనిలో 23 అమైనో యాసిడ్స్, పాలిఫెనాల్స్, ఒలీక్, లినోలెయిక్, లినోలెనిక్ యాసిడ్ వంటి అసంతృప్త ఫ్యాటీ యాసిడ్స్ ఉన్నాయి. మీ బిడ్డకు 6 నెలలు దాటిన తర్వాత నుంచి ఖర్జూరం పెట్టవచ్చు. ఇది కొంచెం గట్టిగా ఉంటుంది కాబట్టి.. మెత్తగా చేసి ఇవ్వడం మేలు. రోజూ నాలుగు ఖర్జూరాలను పిల్లల డైట్‌లో చేరిస్తే.. వారి ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఖర్జూరాలు హిమోగ్లోబిన్ స్థాయిని కూడా పెంచుతాయి. మీ బిడ్డను వెచ్చగా ఉంచుతాయి.

గుడ్లు.. గుడ్లలో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయని మనందరికీ తెలిసిన విషయమే. మీ బిడ్డకు 8 నెలల వయస్సు వచ్చిన తర్వాత మీరు గుడ్లు ఇవ్వడం ప్రారంభించవచ్చు. వారానికి 2 లేదా 3 సార్లు గుడ్డు పెడితే సరిపోతుంది. వ్యాధి కారకాలతో పోరాడే పోషకాలున్న సూపర్ ఫుడ్ ఇది. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు.. ఇవన్నీ కోడిగుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. దీనిలో ఫోలేట్, సెలీనియం, ఫాస్పరస్, విటమిన్ ఎ, బి12, బి5, బి2 వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మీ పిల్లలో ఇమ్యూనిటీని పెంచుతాయి.

చికెన్, ఫిష్.. మీ బిడ్డకు ఏడాది పూర్తైతే.. చేపలు, చికెన్ కూడా తినిపించవచ్చు. మీటిని మెత్తగా ఉడికించి మాత్రమే వాళ్లకు పెట్టాలి. చేపలు, చికెన్‌లో ప్రొటీన్ సమృద్ధిగా ఉంటుంది. చలిలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి సూప్‌లు కూడా బెస్ట్ ఆప్షన్. చేపలు, చికెన్‌తో సూప్ చేసి పెట్టినా మంచిదే.

నెయ్యి.. నెయ్యిలో ఉండే విటమిన్స్, యాంటీఆక్సిడెంట్స్, మినరల్స్, ఎసెన్షియల్ అమినో యాసిడ్స్ పిల్లల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయి. నెయ్యిలో ఉండే పోషకాలు.. శీతాకాలంలో వారిని వెచ్చగా ఉంచుతాయి. మీరు పప్పులు, కిచిడీ, ఓట్స్‌లో నెయ్యి వేసి పిల్లలకు పెడితే.. వారి ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

తేనె.. మీ బిడ్డకు ఏడాది దాటిన తర్వాత.. తేనె ఇవ్వడం స్టార్ట్ చేయవచ్చు. వారానికి ఒకటి లేదా రెండుసార్లు సగం టీస్పూన్ తేనె ఇస్తే వారికి ఇమ్యూనిటీ పెరుగుతుంది. వారికి జలుబు, దగ్గు, గొంతు సమస్యలు రాకుండా తేనె వారిని రక్షిస్తుంది. ఒక సంవత్సరం కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు రాత్రి పడుకునే ముందు దగ్గు ఎక్కువగా ఉంటే.. 1.5 టీస్పూన్ల తేనెను ఇవ్వవచ్చు.

నానబెట్టిన ఖర్జూరాలు తింటే ఇన్ని ప్రయోజనాలున్నాయా? తెలిస్తే అసలు వదిలిపెట్టరు

డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వాటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాంటి హెల్తీ ఫుడ్స్ లో ఖర్జూరాలు కూడా ఒకటి. ముఖ్యంగా నానబెట్టిన ఖర్జూరాలను తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఇందుకోసం ఖర్జూరాలను రాత్రంతా నానబెట్టండి. మరునటి రోజు ఉదయం పరగడుపునే వాటిని తినండి. వీటిలో ఫైబర్, విటమిన్లు, ప్రొటీన్లు, క్యాల్షియం పుష్కలంగా ఉంటాయి. మీరు వాటిని క్రమం తప్పకుండా తీసుకుంటే పలు రోగాలు దూరమవుతాయి. ముఖ్యంగా మధుమేహంతో బాధపడే వారికి ఖర్జూరం తీసుకుంటే చాలా మేలు చేస్తుంది. ఇది తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. నానబెట్టిన ఖర్జూరాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. అలాగే రోజూ ఉదయాన్నే నానబెట్టిన ఖర్జూరాన్ని తినడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల బరువు కూడా అదుపులో ఉంటుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులను దూరం చేయడంలో సహాయపడుతుంది.

జ్ఞాపక శక్తి పెరుగుతుంది..

నానబెట్టిన ఖర్జూరాన్ని తీసుకోవడం వల్ల మెదడుకు చాలా మేలు జరుగుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల మనసుకు పదును పెడుతుంది. ఇది మీ సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ బి ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

చర్మానికి మేలు ..

ఖర్జూరంలో చాలా విటమిన్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా చర్మంపై ముడతలను తొలగించే యాంటీ ఏజింగ్ కారకంగా పనిచేస్తుంది.

మలబద్ధతానికి చెక్..

ఖర్జూరంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది అనేక కడుపు సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కూడా సహాయపడుతుంది. అందుకే రోజూ ఉదయాన్నే నానబెట్టిన ఖర్జూరాన్ని తినాలి.

ఎముకలను దృఢంగా చేస్తాయి

నానబెట్టిన ఖర్జూరంలో మాంగనీస్, కాపర్, సెలీనియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందేందుకు ఇవి పనిచేస్తాయి. అలాగే ఎముకలకు సంబంధించిన పలు ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి.

రోజంతా ఎనర్జీగా..

నానబెట్టిన ఖర్జూరాలను తినడం ద్వారా, మీరు రోజంతా ఎనర్జీగా ఉంటారు. ఇవి అలసట, బలహీనతను తొలగిస్తాయి. అలాగే శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతాయి.

చలికాలంలో ఈ 5 తప్పులు చేయకండి మీ శరీర బరువు పెరుగుతుంది!

సాధారణంగా సృష్టి కష్టమని, విధ్వంసం సులభమని చెబుతారు. కానీ, అది శరీర బరువుల్లో తిరగబడుతుంది.బరువు పెరగడం సులభం, బరువు కోల్పోవడం కష్టం. ముఖ్యంగా సెడెంటరీ లైఫ్ స్టైల్ పాలో అయ్యే మన లాంటి వారికి బరువు తగ్గడం పెద్ద ఛాలెంజ్.

ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని కసరత్తులు చేసినా బరువు తగ్గడానికి ఇబ్బంది పడే వారు చాలా మంది ఉన్నారు. ఆకలిగా ఉన్నప్పుడు ఆహారం తీసుకోవడం, శరీరం అలసిపోయినప్పుడు నిద్రపోవడం ఈ మూడు విషయాలను పాటిస్తే శరీరం ఆరోగ్యంగా ఉంటుందని మన పూర్వీకులు చెప్పారు.

క్యారెట్లు చల్లని కాలంలో మాంసం వంటకాలకు విరుద్ధంగా తినవచ్చు. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు సులభంగా జీర్ణమవుతాయి. ఆలాగే, బరువు పెరగకుండా నిరోధించవచ్చు.

పాలకూర బచ్చలికూర ఆహారాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు ఆకలి బాధలను తగ్గిస్తుంది. మరియు ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ చలికాలంలో శరీరానికి మంచి శారీరక శక్తిని అందిస్తుంది.

బంగాళదుంపలు బరువు తగ్గవని అందరూ నమ్ముతారు. అయితే ఇందులో ఉండే కరిగే మరియు కరగని ఫైబర్ శరీరంలో నిల్వ ఉన్న చెడు కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. మంచి ప్రయోజనాల కోసం, బంగాళాదుంపలను ఉడికించి, తొక్కతో తినడం మంచిది.

ఉల్లిపాయలలో ఉండే క్రోమియం అనే పదార్థం బరువు తగ్గడానికి గొప్ప సాధనం. అలాగే ఇందులో ఉండే మినరల్స్ శరీరంలోని గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచడంలో మేలు చేస్తాయి.

ముల్లంగి అయితే ముల్లంగి ఒక చిన్న శాఖాహార కూరగాయ. ఇందులో చాలా ఫైబర్ మరియు వాటర్ కంటెంట్ ఉంటుంది. ఇది ఆకలిని అరికడుతుంది మరియు అనవసరమైన జంక్ ఫుడ్ తినడం నిరోధిస్తుంది, ఇది బరువు పెరగడాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

దేవుని గుమ్మం వెంకటేశ్వరుని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం దర్శించుకున్నారు . ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ కు ఆలయ కార్య నిర్వహణ అధికారి రమాబాయి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,,వైసీపీ యువ నాయకులు దాడి జైదీప్, కార్పొరేటర్లు. మందపాటి సునీత జానకిరామరాజు, ఎంపీపీలు గొర్లి సూరిబాబు. కరక లక్ష్మి 81వ వార్డు ఇంచార్జ్ పీ లా రాంబాబు,ఆలయ మాజీ చైర్మన్ సకల గోవిందరావు, ఆలయ అర్చకులు పులకడంగిరిబాబు, కలకండం విజయబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్‌కు విశాఖరత్న కళాపరిషత్ 'ఎన్టీఆర్ స్మారక పురస్కారం'

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావును దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖ రత్న కళాపరిషత్ డా.నందమూరి తారక రామారావు స్మారక పురస్కారాన్ని ప్రధానం చేసింది. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను విశాఖరత్న కళా పరిషత్, డా.నందమూరి తారక రామారావు నాటకోత్సవాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ నగరంలో సంవత్సరం పాటు ప్రతి నెల కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభా వంతులను గుర్తించి ఎన్టీఆర్ స్మారక పురస్కారాలను ప్రధానం చేస్తున్నారు. అందులో భాగంగా ఎనిమిదో నెల కార్యక్రమాన్ని ఉపకార గ్రూప్ అధినేత కందర్ప అచ్యుత రావు సహకారంతో ద్వారకానగర్ పౌర గ్రంథాలయం ఏసీ ఆడిటోరియంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు హేమసుందర్ తో పాటు పలువురు పాత్రికేయులు, సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కళా రంగ ప్రముఖులను అతిథులచే ఎన్టీఆర్ స్మారక పురస్కారాలతో కిరీటం, దుస్సాలువా జ్ఞాపక అందించి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆహూతులను అకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కళా భూషణ్ పీవీ భాస్కరరావు, అతిథులు గొడి నరసింహాచారి విజయలక్ష్మి దంపతులు, సీనీ దర్శకులు దుగ్గిరపల్ల దివాకర్, కుమార్ నాయక్, తిలక్ పట్నాయక్, సన్ మూర్తి,మల్లిక ఇతర ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలను అభినందించారు.

దివ్యాంగులకు బీచ్ ర్యాంప్ ఏర్పాటు చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుని క్యాంపు ఆఫీస్ నందు కలసిన దివ్యాంగుల సేవాసంఘం ప్రెసిడెంట్ డా. ఎం.సురేష్ మీనన్ కలిసి జీవీఎంసీ కమిషనర్‌ను కోరారు. సింహాచలం దేవస్థానం లో దివ్యాంగులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వ సంస్థలో డిజెబుల్డ్ ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. విశాఖపట్నం బీచ్ లో బీచ్ రాంప్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం నూతన క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఎం.సురేష్ మీనన్, తిరుపతి, గురుమూర్తి, గణేష్. స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఉద్యోగులకు మరో చిక్కు!

తాజాగా జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ (ముఖ ఆధారిత హాజరు) ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర సచివాలయం స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బయోమెట్రిక్ ద్వారానే హాజరు వేయడాన్ని తప్పనిసరి చేసింది. జనవరి 2 నుంచి ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఈ నేపథ్యంలో ఉదయం పది గంటలకు ఉద్యోగులంతా తమ విధులకు హాజరుకావాలి. పది నిమిషాలపాటు గ్రేస్ పీరియడ్ ఉంటుంది. అంటే.. ఉదయం 10.10 గంటల వరకు ఉద్యోగులు బయోమెట్రిక్ హాజరు వేయొచ్చు. ఆ తర్వాత అంటే 10.10 గంటలు దాటితే మాత్రం ఉద్యోగుల జీతాల్లో కోత పడనుంది. ఆలస్యం అయిన మేర ఉద్యోగుల జీతాలను తగ్గించనుంది.

ఇప్పటికే ఉద్యోగ సంఘాలు జగన్ ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. ప్రతి నెలా జీతాలు ఆలస్యంగా చెల్లిస్తున్నాయని బహిరంగంగానే విమర్శలు చేస్తున్నాయి. డిసెంబర్ నెలలో సైతం కొన్ని విభాగాలు ఉద్యోగులకు రెండు వారాలు గడిచాక కానీ జీతాలు పడలేదు.

ఈ నేపథ్యంలో ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వడం చేతకావడం లేదు కానీ.. కొద్ది నిమిషాల ఆలస్యమైందని జీతాలు కత్తిరించే అధికారం ప్రభుత్వానికి ఎక్కడ ఉంటుందని ఉద్యోగ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

వైసీపీలోనే కొంతమంది ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు టాక్ నడుస్తోంది.

ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం కూడా లేదని.. ఇలాంటి సమయంలో లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులకు చేరువ కావడానికి నిర్ణయాలు తీసుకోవాల్సిన ప్రభుత్వం.. ఉద్యోగుల అగ్రహాన్ని మరింత పెంచేలా వ్యవహరించడం సరికాదని అంటున్నారు. ఇది ఎన్నికల్లో తమకు నష్టం చేకూర్చే ప్రమాదం ఉందని వైసీపీ నేతలు లోలోన మథనపడుతున్నట్టు గాసిప్స్ వినిపిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్లో ఇప్పటి వరకు కొన్ని విభాగాలకే పరిమితమైన ముఖ ఆధారిత హాజరును జనవరి 2 నుంచి రాష్ట్ర సచివాలయం జిల్లా కేంద్ర కార్యాలయాలు హెచ్వోడీ ఆఫీసులకు ప్రభుత్వం విస్తరించింది. అయితే వీకెండ్ సెలవులతో ఇంకా యాప్ డౌన్ లోడ్ ప్రక్రియ పూర్తి కాలేదని అంటున్నారు. అలాగే కొన్ని చోట్ల సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు. స్మార్ట్ ఫోన్లు లేనివాళ్ల హాజరు ఎలా వేయాలని నిలదీస్తున్నారు. యాప్ డౌన్ లోడ్ సాంకేతిక సమస్యల పరిష్కారానికి మరికొద్ది రోజులు సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఈ విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తుండగా ఇకపై అన్ని ప్రభుత్వ శాఖల్లోను ముఖ ఆధారిత హాజరు అమలు చేయనున్నారు. ఉద్యోగులతో పాటు డీడీవోలకు యాప్ వినియోగంపై మార్గదర్శకాలు ఇప్పటికే జారీ అయ్యాయి. మరోవైపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల వివరాలు బాధ్యతలు తీసుకునే జీతం వంటి సమాచారాన్ని బోర్డుల రూపంలో ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించిందని చెబుతున్నారు. మొత్తంగా కొత్త ఏడాదిలో సరికొత్త కొత్త రూల్స్ ను జగన్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని చెబుతున్నారు.

జనవరి 2న తొలి రోజు యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకోవడానికి పలు ప్రాంతాల ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారని వార్తలు వచ్చాయి. హాజరు నమోదు చేసినా సాంకేతిక సమస్యలతో యాప్ లో హాజరు పడక ఇబ్బందులు పడ్డారని తెలుస్తోంది. కొంతమందికి యాప్ ను వినియోగించుకోవడంపై అవగాహన లేకపోవడంతో వారు కూడా అయోమయంలో పడిపోయారని అంటున్నారు. ఫోన్ నంబర్ ఈ కేవైసీ కూడా అప్ డేట్ కావటం లేదని చెబుతున్నారు. రెండు మూడు రోజుల్లో సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నారు.

కేజీహెచ్ ఆర్థోపెడిక్ అధిపతిగా డా. అశోక్

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): కెజిహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంటు గా ఎముకల విభాగ ప్రొఫెసర్ డాక్టర్ పి అశోక్ కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన గుంటూరు జిజిహెచ్ ఎముకల విభాగాధిపతిగా కొనసాగుతున్నారు. గత 20 నెలలుగా కెజిహెచ్ పర్యవేక్షక వైద్యాధికారిగా కొనసాగుతున్న డాక్ ర్ పి మైథిలి శనివారం పదవీ విరమణ చేసారు. ఖాళీ అయిన ఆ పోస్టులో డాక్టర్ పి అశోక్ కుమార్ ను ఇన్చార్జిగా నియమిస్తూ వైద్య విద్యాశాఖ సంచాలకులు (డియమ్ఈ) వినోద్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. గతేడాది జూలై నెల వరకూ కెజిహెచ్ ఎముకల విభాధిపతిగా కొనసాగారు. అప్పట్లో జరిగిన సాధారణ బదిలీల్లో ఆయనకు గుంటూరు బదిలీ చేసారు. కెజిహెచ్ సూపరింటెండెంగా ఎడియమ్ఈ (అదనపు వైద్య విద్యా సంచాలకులు) క్యాడర్లో ఉన్న వైద్యాధికారిని నియమించాల్సి వుంది. ప్రస్తుతం ఎడియమ్ఈ పదోన్నతుల అంశం ప్రస్తుతం ప్రభుత్వ స్థాయిలో వుంది. ఆ జాబితాలో డాక్టర్ అశోక్ కుమార్ పేరు ఉండడం , సర్వీసు ఇంకా రెండేళ్ళకు పైగా ఉండడంతో ఆయనను ఇన్చార్జిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 2015 నుండి ప్రొఫెసర్ గా కొనసాగుతున్నారు. ఈ రోజు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమం లో శ్రీ బత్తుల చిరంజీవి కనక మహాలక్ష్మి అమ్మవారు పాలక మండలి సభ్యులుగా పనిచేసినారు. ధాభార్యర్థ ఎంప్లాయీస్ అసోసియేషన్, టివిడి దాస్, హిమా హనుమానిబేరియన్ వ్యవస్థాపకులు, శ్రీమతి భూతం భాగ్య లక్ష్మి రాష్ట్ర నర్సస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు,శ్రీ కె వి వెంకటేశ్వరరావు రాష్ట్ర లేబ్ టెక్నీషియన్స్ మరియు అసిస్టెంట్ మాజీ అధ్యక్షులు, మరియు చంద్రకళ రాంబో కిక్ బాక్సింగ్ కోచ్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, నేతలు, కార్యకర్తలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విశాఖ, అనకాపల్లి జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు. స్థానిక మింది క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మంత్రి అమర్నాథ్ కు శుభాకాంక్షలు అందజేశారు.

ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, నిర్దేశించిన లక్ష్యాలు విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువుగా తీసుకు వెళ్లేందుకు అధికారులు మరింత కృషి చేయాలని కోరారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కార్యకర్తలు, నాయకులు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట జెడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు,కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, మలసాల కిషోర్, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పీ. డి గాంధీ, వ్యవసాయ మండలి డైరెక్టర్ ఆదారి సూరి అప్పారావు, శంకరం సర్పంచ్ రామకృష్ణ,సోమా నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ శోభ, పందాడి పద్మ, పల్లా శ్రీను, రమణ అప్పారావు, బాధవు తాత రావు, పసుపులేటి రామకృష్ణ, పూడి చిన్న బాబు, అనకాపల్లి ఎంపీపీ కార్యాలయ సిబ్బంది, కరక శేము, అనకాపల్లి ఎంపీడీఓ చంద్రశేఖర్, అనకాపల్లి డీఎస్పీ సుసీల్ కుమార్, సీఐ దాడి మోహన్ రావు, అనకాపల్లి రూరల్ సీఐ రవి కుమార్, ఎస్సై దివాకర్ యాదవ్, ఏపీఐఐసీ అచ్యుతాపురం జెడ్.ఎం. శ్రీనాథ్, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ సెంటర్ అనకాపల్లి జిఎం శ్రీధర్, ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పించను దారుల సంఘం డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి 2023 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పించనుదారుల డైరీని ఆవిష్కరించారు. అనకాపల్లి జిల్లా సంఘ అధ్యక్షుడు ఉర్లె శ్రీరామమూర్తి ఇతర సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన సంఘం డైరీ ని ఆవిష్కరించారు. జిల్లా పీఆర్వో సంఘం వారు కూడా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అదనంగా 19 ఫస్ట్ మైల్ కనెక్టివిటీ (ఎఫ్ఎంసి) ప్రాజెక్టులను చేపట్టనున్న బొగ్గు మంత్రిత్వ శాఖ

విజయవాడ, (పీఐబీ): కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్), ఎన్‌సిసిఎల్ కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ 330 మిలియన్ టన్నుల (ఎంటి)ల సామర్థ్యంతో అదనపు 19 తొలి మైలు అనుసంధానం (ఎఫ్ఎంసి) ప్రాజెక్టులనుచేపట్టనుంది. ఈ ప్రాజెక్టులను ఆర్థిక సంవత్సరం 26-27 నాటికి అమలు జరుగనున్నాయి.

మంత్రిత్వ శాఖ 526 ఎంటిపిఎ సామర్థ్యం, రూ. 18000 కోట్ల పెట్టుబడితో 55 ఎఫ్ఎంసి ప్రాజెక్టులు (44- సిఐఎల్, 5 - ఎన్‌సిసిఎల్ & 3 - ఎన్ఎలిసిఐఎల్) ను చేపట్టింది. ఇందులో 95.5 ఎంటిపిఎ సామర్థ్యంతో ఎనిమిది ప్రాజెక్టులను ప్రారంభించగా, మిగిలినవి ఆర్థిక సంవత్సరం 2025లో ప్రారంభించనున్నారు.

భవిష్యత్తులో సమర్థవంతమైన, పర్యావరణ అనుకూలమైన బొగ్గు తవ్వకం, తరలించేందుకు, మంత్రిత్వ శాఖ బొగ్గు గనుల సమీపంలో ఉన్న రైల్వేసైడింగ్స్ ద్వారా ఫస్ట్ మైల్ కనెక్టివిటీ, బొగ్గు క్షేత్రాలలో రైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం సహా నేషనల్ కోల్ లాజిస్టిక్ ప్లాన్ (జాతీయ బొగ్గు వ్యూహ ప్రణాళిక)ను అభివృద్ధి చేసేందుకు పని చేస్తోంది. ఆర్థిక సంవత్సరం 25కు 1.31 బిలియన్ టన్నుల బొగ్గును, ఆర్థిక సంవత్సరం 30 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని బొగ్గు మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో, తక్కువ ఖర్చుతో కూడిన, వేగవంతమైన, పర్యావరణ అనుకూల పద్ధతిలో బొగ్గు రవాణాను అభివృద్ధి చేయడం ముఖ్యం.

ఎఫ్ ఎంసి కింద యాంత్రిక బొగ్గు రవాణాను, లోడింగ్ వ్యవస్థను అధునాతనం చేసేందుకు చర్యలు చేపట్టడమే కాక, గనులలో బొగ్గును రవాణా చేసేందుకు రోడ్డు రవాణాను తొలగించేందుకు సమగ్ర విధానాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రిత్వ శాఖ వ్యూహాన్ని రూపొందించింది.

వేగవంతమైన సరుకు నింపే వ్యవస్థలతో కూడిన కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు (సిహెచ్‌పిలు), ఎన్‌సిఎల్‌లకు బొగ్గును దంచడం, దానిని పరిమాణానికి అనుగుణంగా చేయడం, వేగవంతమైన కంప్యూటర్ మద్దతుతో సరుకు నింపడం వంటి ప్రయోజనాలు ఉంటాయి.

నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఇఆర్ఐ), నాగ్‌పూర్ ద్వారా 2020-21లో అధ్యయనాన్ని చేపట్టారు.

ఇలా చేయడం ద్వారా ప్రతి ఏడాదీ కర్బన ఉద్గారాలను మితం చేయడం, ట్రక్కుల కదలికల సాంద్రత తగ్గింపు, ఏడాదికి రూ. 2100 కోట్ల విలువైన డీజిల్ ఆదా చేయడం జరుగుతుందని ఎన్ఇఆర్ఐ నివేదిక నిర్ధారించింది.

కిల్కారి" ద్వారా గర్భిణీలు, శిశు ఆరోగ్యంపై అవగాహన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): "కిల్కారి" (పిలుపు) వాయిస్ ద్వారా గర్భిణీలు, శిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరుగుతోందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. బగాది జగన్నాథ రావు తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ కిల్కారి వాయిస్ లో నాలుగు విభాగాలలో సాంకేతిక ఆరోగ్య సందేశాలను అందించడం జరుగుతోందని అన్నారు. కిల్కారి ఐ.వి.ఆర్.కి రికార్డింగ్ ద్వారా 72 సందేశాలు అందిస్తుందని అందులో గర్భిణీలు, శిశు ఆరోగ్యం, ఆసుపత్రి ప్రసవాలుపై సందేశాలు మొబైల్ ఫోన్ ద్వారా వినిపిస్తుందని చెప్పారు. కిల్కారీ వాయిస్ తో అన్నయ్య, వదినమ్మ, నమస్కారం! బాగున్నారా! భారత ప్రభుత్వం నుండి ఫోన్ చేస్తున్నాము అని వస్తుందని, ఇది ఆరు వారాలు పాటు 012 4458800 ఫోన్ నెంబరు నుండి గర్భిణీలకు, బాలింతలకు కాల్ చేసి సాంకేతిక ఆరోగ్య సందేశాలను ఇస్తుందని వివరించారు. ఫోన్ లిఫ్ట్ చేయకపోతే 14423 ఫోన్ కు కాల్ చేయవచ్చని చెప్పారు. ఆశా కార్యకర్తలు గర్భిణీలకు "కిల్కారి" పై అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఇందులో అందిన వివరాలు ప్రజా స్పందనగా సమర్పించబడం జరుగుతుందని ఆయన తెలిపారు.

85 ఏళ్ల వయసులో దీక్ష చేస్తున్నారు.. బాబా ఆదేశమే చెయడుతున్నా

కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్షకు దిగిన మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్యను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించిన సంగతి తెలిసిందే. నిన్న రాత్రి 11 గంటల సమయంలో జోగయ్య ఇంటికి చేరుకున్న దాదాపు 400 మంది పోలీసుల భద్రత మధ్య జోగయ్యను అదుపులోకి తీసుకున్నారు. అంబులెన్సులోకి ఎక్కించి ఏలూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయనను చూసేందుకు ఆసుపత్రిలోకి ఎవరినీ పోలీసులు అనుమతించడం లేదు. ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందిస్తూ... 'కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య కాపు రిజర్వేషన్ కోసం చేస్తున్న ఆమరణ దీక్షపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలి. 85 సంవత్సరాల వయసులో ఆయన దీక్ష చేపట్టారు.

పలు దేవాలయాలలో వెంకన్నను దర్శించుకున్న నగర మేయర్ దంపతులు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): వైకుంఠ ఏకాదశి రోజున దైవ దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం మేయర్ దంపతులు 11వ వార్డు అరిలోవ, టి.జి.పి పాయింట్ వెంకన్న స్వామిని, 20వ వార్డు పెదవాల్తేరు వెంకటేశ్వర స్వామిని, 23వ వార్డులోని మద్దిలపాలెంలోని వెంకటేశ్వర స్వామిని మందిరాలను ఆయా కార్పొరేటర్లు గుడ్ల విజయసాయి, నెక్కల్ల లక్ష్మి లతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ అర్చకుల మేయర్ దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మార్గశిర మాసం శుక్లపక్షం ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని పిలుస్తారని, ఈ రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగి ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఈ వైకుంఠ ఏకాదశి మహావిష్ణువు ఎంతో ప్రీతి మైనదని ఆ స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొంగి స్వర్గం లభిస్తుందని భక్తుల నమ్మకం అని తెలిపారు. ఈ సంవత్సరం నగర ప్రజలకు మంచి పాలన తోపాటు సకరాభివృద్ధి జరిగేలా చూడాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

నిర్ణీత గడువులోపు స్పందన గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన గ్రీవెన్స్ కు వస్తున్న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 110 అర్జీలను స్వీకరించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం అర్జీలను పరిశీలించి సరైన పరిష్కారం సకాలంలో చూపించాలన్నారు.లి

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఫేషియల్ అటెండెన్స్ అమలు చేయాల్సిందిగా ఆదేశించారు.

జర్నలిజం విభాగాధిపతిగా సి.ఎం. వినయ్ కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వ విద్యాలయం జర్నలిజం విభాగాధిపతిగా డాక్టర్ సి.ఎం వినయ్ కుమార్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి ఉత్తర్వులు స్వీకరించారు. అనంతరం ఆయన విభాగంలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్‌ను విభాగ ఆచార్యులు డి.వి.ఆర్ మూర్తి, సి.హెచ్ రామకృష్ణ, టి.విజయలక్ష్మిలు అభినందించారు.

అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 25 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీసు కార్యాలయంలో జనవరి 2 న జిల్లా ఎస్పీ గౌతమి శాలి, "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని అధికారు లను ఆదేశించారు.వీటిలో ముఖ్యంగా ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు , చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

పరవాడలో వైయస్సార్ పెన్షన్ కానుక అందజేత

పరవాడ, (విశాఖ సమాచారమ్): మేజర్ పంచాయతీ పరవాడ లో వై.ఎస్.ఆర్ పెన్షన్ నూతన సంవత్సర కానుకగా 2500 నుండి 2750 రూపాయలకు పెంచిన పెన్షన్ లు , అలాగే నూతనంగా మంజూరు చేసిన పెన్షన్ లు పంపిణీ సోమవారం వైయస్సార్ రాష్ట్ర సీఈసీ సభ్యులు, పైల శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి నుండి వారం రోజులు పాటు రాష్ట్రం లో పెన్షన్ వారోత్సవాలు మొదలయ్యాయిని అన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అవ్వాతాతల కష్టాలను గుర్తించి వారి పెన్షన్లు దఫా దఫాలుగా పెంచుతూ 3 వేలు రూపాయలు ఇస్తానని, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ పథకం మీద పెట్టారని అన్నారు.ఈ రోజు నుంచి అర్హత గల ప్రతి ఒక్కరికి వృద్ధాప్య, వితంతు, వికలాంగ, డప్పు వాయిద్య కళాకారులకు,కిడ్నీ పెన్షన్లు,చేనేత సామాజిక పెన్షన్ ను 2500 నుండి 2750 పెంచిన పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందారు రామారావు, వార్డు మెంబెర్లు పైల హరీష్, పైల వెంకట రావు, పోతల అప్పలనాయుడు,వర్రి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లు అచ్చుతరావు, నిహారిక , సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్ లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

దిబ్బవీధిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనానికి తరలివచ్చిన భక్తులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెందిబ్బవీధి కొబ్బరి తోటలో శ్రీనివాస భక్త బృందం ఆధ్వర్యంలో సోమవారం నుండి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణ మహోత్సవాలు లోభాగంగా సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వేకువజాము నుండి భక్తులు అలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్ కమిషనర్ కే కనకమహాలక్ష్మి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు సమర్పించారు. కార్యక్రమానికి వచ్చిన కమిషనర్ కు శ్రీనివాస భక్త బృందం సభ్యులు మద్దాల కృష్ణారావు, ఎల్లపు సత్యనారాయణ, ఎల్లపు గోవింద, అల్ల సంతోష్ కుమార్, కాండ్రే కుల జయరాం మద్దాల వంశీ సాయికుమార్, మద్దాలక్రాంతి కుమార్ ,మద్దాల వరహా నూకేశ్వరారావు సాదర స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మద్దాల కృష్ణారావు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి తిరువీధి ఉత్సవం జరుగుతుందని, బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవ%శ% అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని భక్తులు ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి కృప కటాక్షాలు పొందాలని కోరారు

జివిఎంసిలో "స్పందన"కు 51 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు నిర్వహించారు.

"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 51 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 1, రెండవ జోనుకు 6, మూడవ జోనుకు 7, నాలుగవ జోనుకు 13, అయిదవ జోనుకు 10, ఆరవ జోనుకు 9, ఎనిమిదవ జోనుకు 3, మెయిన్ ఆఫీసునకు 2, మొత్తము 51 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా & అక్కౌంట్స్ విభాగానికి 2, రెవెన్యూకు 6, ప్రజారోగ్యానికి 3, టౌన్ ప్లానింగ్ కు 19, ఇంజనీరింగ్/ఎడిహెచ్ కు 9, యుసిడికి 12 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, జెడి(అమృత్) విజయ భారతి, సెక్రెటరీ పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, రీజనల్ పైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిసి(రెవెన్యూ) ఫణికర, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపిన ఎపి టిడ్కో చైర్మన్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి ని మర్యాద పూరకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ గారి పర్యటనలో భాగంగా నేడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ని వారి క్యాంపు కార్యాలయం లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం ముఖ్యమంత్రి ఛైర్మెన్ గని ఆత్మీయంగా పలకరిస్తూ టిడ్కో హౌసింగ్ పై చేస్తున్నటువంటి కృషి తదుపరి నియోజకవర్గంలో ఉన్నటువంటి పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళడంజరిగింది.ముఖ్యమంత్రివై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశమునకు టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ నేడు మునిసిపల్ శాఖా మాత్యులు అదిమూలపు సురేష్ టిడ్కో మేనేజంగ్ డైరెక్టర్ శ్రీధర్ ఐ ఏ ఎస్ గార్ల తో కలిసి సమావేశంనకు హాజరు.ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమములో భాగముగా ఏ.యం.ఏ.వై - వై.ఎస్.ఆర్ జగనన్న నగర్ జి+3 గృహ నిర్మాణం పథకం లో భాగముగా రాష్ట్రములో వివిధ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు నగర పంచాయతీ లలో సుమారుగా 2 లక్షలు 62 వేల 500 గృహాలకు సంబందించి అమలు జరుతున్న తీరును అదే విధముగా నేటివరకు సుమారుగా 45 వేలు గృహ ప్రవేశాలు జరిగినటువంటి ప్రాంతాలు విధానమును, రాబోయే మార్చ్ -2023 నాటికి మరొక 50 వేల వరకు గృహ ప్రవేశాలు ప్రారంభోత్సవం చేసేందుకు కెయిదుముగా ఉన్నటువంటి ప్రాంతాలు గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తము ఖర్చు చేయబోతున్నటు వంటి ఆర్థికమొత్తము, ప్రాంతాల వారీగా చేపట్టిన పనులు గురుంచి సంభందిత అధికారులతో కలిసి ముఖ్యమంత్రి కి నివేదిక రూపంలో వివరించడం జరిగింది.ముఖ్యమంత్రి ఛైర్మెన్ అధికారుల ద్వారా నేటివరకు జరిగినటువంటి టిడ్కో గృహ ప్రవేశాలు తీరును తెలుసుకున్న తరువాత సంతృప్తిని వ్యక్తం చెయ్యడం జరిగింది.ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్లలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని,నాణ్యత మౌలిక సదుపాయాల కల్పన విషయములో ఎటువంటి రాజీపడకుండా పని చురుగ్గా జరిగే విధముగా చూడాలని ఆదేశించడం జరిగింది.రాబోయే మార్చ్ 2023 నాటికి పూర్తి స్థాయిలో అన్ని ప్రాంతాలలో సకల సదుపాయాలతో గృహాల అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా లక్ష్యాలను పూర్తి స్థాయిలో అధిగమించేలా సంభందిత కాంట్రాక్టర్ ఏజెన్సీ వారితో ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని నిర్మాణ పనులలో పురోగతి సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చెయ్యడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో టిడ్కో రాష్ట్ర కార్యాలయపు చీఫ్ ఇంజనీర్స్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన జీప్ - మలుపు వద్ద బోల్తా!

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కొమరాడ మండలం జాకూరు నుండి కొమరాడ వస్తుండగా మార్గమధ్యలో దాన్యం లోడుతో వస్తున్న ట్రక్కు మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది అందులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మృతి చెందరూ హిమరీక హరికృష్ణ 25 సం మహిళ కొలక చంద్రమ్మ 60 సం మరొక వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి పింఛన్ల వారోత్సవాలు

విజయనగరం: అవ్వాతాతలకు ఆర్థిక సాయం పెంపు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఇతర వర్గాల వారికి కొత్త పింఛన్ల మంజూరు నేపథ్యంలో జిల్లాలో చేపట్టనున్న వారోత్సవాలు నేటి నుంచి ప్రారంభంకానున్నాయి. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజమండ్రి వేదికగా రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాస్థాయి వారోత్సవాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గంట్యాడ మండలం కొటారుబిల్లి వేదికగా జిల్లా స్థాయి పింఛన్ల వారోత్సవాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఎ. సూర్యకుమారి తెలిపారు.

తంధనుగా రూ.2,750కి పెంచిన పింఛను

నాడు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మెహన్ రెడ్డి పింఛన్ల సాయాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకున్న విషయం విధితమే. పెంచిన పింఛన్లను యథావిధిగా జనవరి 1వ ఆదివారం సెలవు దినం అయిన్నటికీ నూతన సంవత్సర వేడుకులను పురస్కరించుకొని పగానికి పైగా అవ్వాతాతలకు వాలంటీర్లు నగదు సాయం అందజేశారు. శనివారం మెరకముడిదాంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారిల చేతుల మీదుగా పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేసి కొత్త పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు.

కొత్తవి 8,999.. మొత్తం 2.83 లక్షలు

జిల్లాలో కొత్తగా 8,999 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయి. అందులో అధికంగా 3,586 మంది వితంతువులు ఉన్నారు. తర్వాతి స్థానంలో 3,438 మంది అవ్వాతాతలు ఉండగా, మూడో స్థానంలో వికిన్న ప్రతిభావంతులు 1,242 మంది ఉన్నారు. డప్పు కళాకారులు 255 మంది, కల్లుగీత కార్మికులు 198, చర్మకారులు 117, మత్స్యకారులు 102 మంది చొప్పున కొత్త పింఛన్లకు ఎంపికయ్యారు. 48 మంది ఒంటరి మహిళలతో పాటు, 12 మంది నేత కార్మికులు, ఒక హిజ్రా కూడా కొత్త పింఛన్లకు ఎంపిక కావటం గమనార్హం. కొత్తగా పెరిగిన పింఛన్లతో పాటు అవ్వాతాతలకు రూ.2,750 లను కూడా మంత్రి బొత్స చేతుల మీదుగా మంగళవారం కొటారుబిల్లిలో జరిగే కార్యక్రమంలో అందజేసేందుకు అధికారులు సంబంధిత ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో పెరిగిన 8,999 కొత్త పింఛన్లతో లబ్ధిదారుల సంఖ్య 2,83.098 మందికి చేరింది.

శ్రీనివాస కళ్యాణానికి మంత్రి అమర్నాథ్ ని ఆహ్వానించిన శ్రీనివాస భక్త బృందం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం, దిబ్బవీధిలో ఈనెల 4వ తేదీన నిర్వహిస్తున్న శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను సోమవారం నిర్వాహకులు ఆహ్వానించారు . స్థానిక రింగురోడ్డులోనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస భక్తబృందం సభ్యులు మద్దాల కృష్ణారావు ఎల్లపు సత్యనారాయణ విల్లూరి పరమేశ్వరరావు కాంట్రేగుల జయరాం మంత్రి అమర్నాథ్ కుస్వామివారి కళ్యాణ పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు ,కార్పొరేటర్ కొణతాల భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488